VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శనివారం 15.08.2026
సంపుటి : 09 సంచిక : 67 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH www.velthuru.com




# నెక్లెస్ రోడ్డులో ఫూలే దంపతుల విగ్రహాలు ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి





- హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ లు అనిల్ కుమార్ యాదవ్, ఆర్ కృష్ణయ్య, సురేష్ షెట్కర్, ఎంఎల్ఏ లు దానం నాగేందర్, నవీన్ యాదవ్, మందుల సామేల్, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్
- మహాత్మ జ్యోతిబా పూలే, శ్రీమతి సావిత్రీ బాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభ లో సీఎం గారి స్పీచ్ పాయింట్స్..
- మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను దేశంలో ఎక్కడకిపోయినా చూస్తుంటాం..
- ఒక వైపు అంబేద్కర్, మరో వైపు ఇందిరా గాంధీ, మరో వైపు పీవీ నరసింహారావు, మరో వైపు జ్యోతి బాపూలే విగ్రహాలను ఇక్కడ ఆవిష్కరించుకున్నాం..

▶ మిగతా 2లో

## కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే... రాష్ట్ర కేబినెట్ లో జెన్ జీలకు అవకాశం కల్పించాలి

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే టిక్కెట్లలో జెన్ జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- 21 ఏళ్లకే చట్టసభల్లో వెళ్లేందుకు అవకాశం కల్పించాలనే విషయంలో బేధాభిప్రాయం లేదు
- తిరంగా యాత్రలో వచ్చిన వాళ్లంతా జెన్ జీలే...
- కుల, మత, ప్రాంతమనే తేడా



లేకుండా జాతీయ జెండాను చేతపట్టి తిరంగా యాత్ర నిర్వహించడం సంతోషంగా ఉంది

## పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు సీఎం సానుకూలత

- మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ యోధుడు, ప్రజా నాయకుడు పండుగ సాయన్న జయంతిని అక్టోబర్ 22 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు.

▶ మిగతా 2లో

# కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారన్న ఆరోపణలపై సీఎం సమాధానం చెప్పాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహిస్తున్న కీలక శాఖల్లో వసూళ్లు, కమిషన్ల ఆరోపణలు తీవ్రస్థాయికి చేరాయి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ కంపెనీకి ఫీనిక్స్ సంస్థ నుంచి సుమారు ₹15,000 కోట్ల విలువైన ఆస్తులు బదిలీ అయ్యాయనే ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కంపెనీ ఇల్లీగల్ క్రషర్ల మీద



అసెంబ్లీ సాక్షిగా సిట్ వేస్తా అన్నారు రేవంత్ రెడ్డి మరి ఆ సిట్ గురించి ఊసు లేదు పలుకు లేదు

3

## తెలంగాణలో గ్రీన్ మొబిలిటీకి ప్రభుత్వం తోడ్పాటు



- ఎలక్ట్రిక్ వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది
- నూతన టాటా సియెర్రా ఆవిష్కరణ
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 14:

తెలంగాణలో పర్యావరణహిత రవాణా వ్యవస్థను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆత్మగౌరవం కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నాము

- తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే
- తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్తోనే సాధ్యం





## సెప్టెంబర్ మొదటివారంలో పనులు మొదలు కావాల్సిందే...

- ఆగస్టు చివరి నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాల్సిందే
- నాణ్యతలో రాజీ పడొద్దు... ఏర్పాట్లలో శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి
- 'గోదావరి పుష్కరాలు – 2027' కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

2

## ఖర్గేను అవమానించడం బీజేపీ దురహంకారానికి నిదర్శనం: మంత్రి సీతక్క

- ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

ములుగు జిల్లా వెలుతురు ఆగస్టు 14:

ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న బహిరంగ సభ ప్రాంగణాన్ని బీజేపీ శుద్ధి చేయడాన్ని నిరసిస్తూ ఈ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మల్లికార్జున్ ఖర్గేను అవమానించేలా బీజేపీ వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని, ఇది ఒక్క ఖర్గేకు జరిగిన అవమానం కాదని, దేశంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల ప్రజలందరినీ అవమానించినట్లేనని అన్నారు.

▶ మిగతా 2లో





## ఆత్మగౌరవం కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నాము

- **రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా**
- **కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 14:**

చౌటుప్పల్ లోని సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు

నిన్న చేసిన వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు క్లారిటీ ఇచ్చిన గౌరవ ఎమ్మెల్యే

**కామెంట్స్**

రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా...

నేనెక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించలేదు,విమర్శించిను కూడా..

బయట నుండి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే చెప్పా...

నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయం గుర్తు చేశా....

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలి.....

సీమాంధ్ర పాలకులు,సీమాంధ్ర మీడియా చెప్పు చేతల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం నడప వద్దని కోరుతున్నా....

ఆత్మగౌరవం కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నాము...

ప్రజా పాలన అంటే పేదల కోసం పని చేయాలి..

పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదు....

తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ...

తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్ తోనే సాధ్యం

## తెలంగాణలో గ్రీన్ మొబిలిటీకి ప్రభుత్వం...

**(మొదటి పేజీ తరువాయి)**

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రభుత్వం చురుగ్గా ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు.శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన టాటా సియెర్రా ఈవీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టాటా మోటార్స్‌ను అభినందించిన ఆయన, భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, గౌరవనీయమైన బ్రాండ్లలో టాటా ఒకటని పేర్కొన్నారు. విశ్వసనీయత, ఆవిష్కరణలు, భద్రత, నాణ్యత విషయంలో టాటా సంస్థకు సుదీర్ఘమైన గుర్తింపు ఉందన్నారు.టాటా బ్రాండ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న మంత్రి, తాను చాలా సంవత్సరాల పాటు టాటా సఫారీ వాహనాన్ని ఉపయోగించానని, టాటా వాహనాల విశ్వసనీయత తనకు వ్యక్తిగతంగా తెలుసని చెప్పారు.''నూతన సియెర్రా టాటా కుటుంబంలో మరో గర్వించదగిన వాహనం. భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో ఇది గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను'' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

ప్రపంచవ్యాప్తంగా ఆటోమొబైల్ రంగం ప్రస్తుతం భారీ పరివర్తన దిశగా సాగుతోందని, భవిష్యత్ రవాణా వ్యవస్థలో ఎలక్ట్రిక్, సుస్థిర మొబిలిటీ కీలక పాత్ర పోషించనున్నాయని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థను విస్తరించడంలో టాటా మోటార్స్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.

''ఎలక్ట్రిక్ మొబిలిటీ వల్ల కాలుష్యం తగ్గుతుంది. పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, సుస్థిరమైన వాతావరణాన్ని అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది'' అని ఆయన అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని చురుగ్గా ప్రోత్సహిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ మినహాయింపు వంటి ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు.

''తెలంగాణను మరింత పచ్చదనం, పర్యావరణహితమైన, సుస్థిర భవిష్యత్ వైపు తీసుకెళ్లేందుకు ఆటోమొబైల్ పరిశ్రమతో కలిసి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటోంది'' అని మంత్రి చెప్పారు.

నూతన టాటా సియెర్రా ఆవిష్కరణ సందర్భంగా టాటా మోటార్స్ యాజమాన్యం, ఉద్యోగులు, జాస్పర్ టాటా ప్రతినిధులను ఉత్తమ్ కుమార్ రెడ్డి అభినందించారు. భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో నూతన సియెర్రా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ సీనియర్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సత్కరించి, కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖర్గేను అవమానించడం బీజేపీ దురహం కారానికి నిదర్శనం...

**(మొదటి పేజీ తరువాయి)**

కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు.శ్రీరాముడి పేరు చెప్పుకునే వారు ఆయన సమానత్వ స్ఫూర్తిని పాటించాలని మంత్రి సూచించారు. శ్రీరాముడు ప్రజలందరినీ సమానంగా చూసిన ఆదర్శ పాలకుడని, కులమతాల ఆధారంగా వివక్ష చూపలేదని అన్నారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం, సామాన్యులు మరియు అట్టడుగు వర్గాలను అవమానించడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.జాతీయ జెండా విషయంలో కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ చరిత్రను ప్రశ్నించిన సీతక్క, గతంలో జాతీయ జెండా విషయంలో విమర్శలు ఎదుర్కొన్న వారు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.దేశభక్తి, జాతీయవాదం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.మల్లికార్జున్ ఖర్గే గారికి జరిగిన అవమానంపై బీజేపీ నాయకత్వం తక్షణమే క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనపై స్పందించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు."బీజేపీ దురహంకార రాజకీయాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు. ఖబర్దార్ బీజేపీ!" అంటూ మంత్రి సీతక్క హెచ్చరించారు.కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా...

**(మొదటి పేజీ తరువాయి)**

పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని, ఆయన సేవలు, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టాలని వారు ముఖ్యమంత్రిని కోరారు.అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ప్రస్తుతం ఉన్న బీసీ–డీ కేటగిరీ నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చాలని కూడా ముఖ్యమంత్రి గారికి విన్నవించారు.ముదిరాజ్ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ముదిరాజ్ సంఘం నాయకుల విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పండుగ సాయన్న జయంతి అధికారిక నిర్వహణతో పాటు ముదిరాజ్ సామాజిక వర్గం బీసీ–ఏ కేటగిరీకి మార్పు అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు.ముదిరాజ్ సామాజిక వర్గం అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## సెప్టెంబర్ మొదటివారంలో పనులు మొదలు కావాల్సిందే...

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

'గోదావరి పుష్కరాలు–2027' నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'గోదావరి పుష్కరాలు – 2027' కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా...

కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కేబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించిందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్–1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమైన ప్రాంతాల్లో... ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తీసుకోవాలని స్పష్టం చేశారు.

అలా అని... నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్ ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమష్టిగా పని చేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరాలు విజయవంతం అవుతాయన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపం తలెత్తకుండా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ మిస్ అయితే వెంటనే గుర్తించి, లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

కేబినేట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని... అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే... రాష్ట్ర కేబినెట్ లో జెన్ జీలకు అవకాశం కల్పించాలి

- **జాతీయ జెండాలో అశోక చక్రం నిరంతర అభివృద్ధికి ప్రతీక**
- **దేశం కోస త్యాగాలు, బలిదానాలు చేసిన వారి చరిత్రను నేటి యువతకు గుర్తు చేసేందుకే తిరంగా యాత్ర**
- **కాంగ్రెస్ పార్టీ జాతీయ జెండాను కాపీ కొట్టి దేశం అభివృద్ధి కాకుండా చూసింది**
- **అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చూపిన మహనీయుడు మోదీ**
- **మోదీ పాలనలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చిన నేత మోదీ**
- **మోదీ పాలనకు ముందు దేశమంతా అల్లర్లు, అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయి**
- **మోదీ పాలనలో సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ మహదేవ్, ఆపరేషన్ సింధూర్ తో టెర్రరిస్టులకు ముచ్చెమటలు పట్టించారు**
- **దేశ అంతర్గత భద్రతతోపాటు రోడ్లు, రైల్వే, విమానయాన రంగాలను ఊహించని రీతిలో అభివృద్ధి చేశారు**
- **రాజకీయాలను పక్కనపెట్టి మోదీ చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి**
- **భారతీయుడిగా పుట్టడమే మన పూర్వ జన్మ సుక్రుతం**
- **ఈ దేశం నాకేం చేసిందని కాదు, దేశానికి నేనేం చేశానని గుండెపై చేయి వేసుకుని ఆలోచించండి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

21 ఏళ్లకే చట్ట సభల్లోకి ప్రవేశం కల్పించాలనే విషయంలో బేధాభిప్రాయం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రివర్గంలో జెన్ జీలకు అవకాశం కల్పించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. దీంతోపాటు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షాన జెన్ జీలకు అవకాశం కల్పించాలని, ఎమ్మెల్యే టిక్కెట్లలోనూ వారికే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లిబర్టీ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా యాత్ర'కు వేలాది మంది తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ యాత్రను ఉద్దేశించి ప్రసంగించారు. ఏమన్నారంటే....

రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. కుల, మత, ప్రాంతమనే తేడా లేకుండా జాతీయ జెండాను చేతబట్టి వందే మాతరం, భారతమాతాకీ జై అంటూ వేలాది మంది ర్యాలీ తీస్తుంటే, అందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. తిరంగా యాత్రకు వచ్చిన వారిలో అత్యధికులు జెన్ జీలే కన్పిస్తున్నారు. ఇక్కడికి ఒక జెండా పట్టుకోవడానికి రాలేదు. మన దేశ గౌరవాన్ని గుండెల్లో పెట్టుకుని నడవడానికి వచ్చారు. జాతీయ జెండా అంటే భారతీయుల ఆత్మగౌరవ ప్రతీక. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగానికి ప్రతీక. సైనికుల ధైర్యానికి, రైతుల స్వేదానికి, జెన్ జీ కలల ప్రతీక. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్ని లక్షల మంది బలిదానాలు చేశారో, ఎన్ని పోరాటాలు, త్యాగాలు చేశారో నేటి జెన్ జీ తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.జాతీయ జెండాలో కాషాయం అంటే ధైర్యానికి, త్యాగానికి ప్రతీక. తెలుపు రంగ శాంతికి చిహ్నం. ఆకుపచ్చ రంగు అభివృద్ధి, సుసంపన్నతకు గుర్తు. మధ్యలో ఉన్న అశోక చక్రం నిరంతర అభివృద్ధికి ప్రతీక. కానీ కాంగ్రెస్ పార్టీ జాతీయ జెండాను కాపీ కొట్టింది. అభివృద్ధిని నిలిపి వేసింది. ఒక కుటుంబమే రాజ్యమేలింది. దేశం అభివృద్ధి కాకుండా చూసింది. కాంగ్రెస్ పాలనలో భారత్ అంటే గుర్తుకొచ్చేది అల్లర్లు, అవినీతి, అక్రమాలు, అరాచకాలే.మోదీ పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చూపారు. మోదీ పాలనలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చారు. మోదీ పాలనలో సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ మహదేవ్, ఆపరేషన్ సింధూర్ తో టెర్రరిస్టులకు ముచ్చెమటలు పట్టించారు. దేశ అంతర్గత భద్రతతోపాటు రోడ్లు, రైల్వే, విమానయాన రంగాలను ఊహించని రీతిలో అభివృద్ధి చేశారు.రాజకీయాలను పక్కనపెట్టి మోదీ చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. భారతీయుడిగా పుట్టడమే మన పూర్వ జన్మ సుక్రుతం. ఈ దేశం నాకేం చేసిందని కాదు, దేశానికి నేనేం చేశానని గుండెపై చేయి వేసుకుని ఆలోచించండి.

## నెక్లెస్ రోడ్డులో పూలే దంపతుల విగ్రహాలు ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

- **వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలి..**
- **నెక్లెస్ రోడ్డు చౌరస్తా ఇప్పుడు అద్భుతమైన చౌరస్తా గా మారింది**
- **ప్రతి సమస్యను పరిష్కరించుకుంటు వెళ్తున్నాం..**
- **గత ప్రభుత్వం బర్రెలు ,గొర్రెలు పెంచుకోండి, చెప్పులు కుట్టుకోండి, చేపలు పట్టుకోమని చెప్పింది..**
- **వాళ్ల పిల్లలు రాజ్యాలు ఏలాలన్నది వాళ్ల ఆలోచన..**
- **బీసీలు రాజ్యాధికారంలో భాగం అడుగుతారన్న ఉద్దేశంతోనే గొర్రెలు, బర్రెలు పెంచుకోమని చెప్పారు..***
- **ఇప్పుడు కూడా చెప్పులు కుట్టుకోవాల్సిందేనా.. ఇప్పుడు కూడా గొర్రెల, బర్రెలు కాసుకోవాల్సిందే..**
- **ఈ సమాజం చదువుకోవద్దా.. ఐఎఎస్ లు,ఐపీఎస్ లు, మంత్రులు,ఎమ్మెల్యేలు కావొద్దా..**
- **చదవు ఒక్కటే తలరాతలు మారుస్తుంది.. తెలంగాణ ను మారుస్తుంది..**
- **చదువు ఒక్కటే పరిష్కారం..అదే మార్గం..**
- **తెలంగాణను ప్రపంచ పఠంలో పెట్టడానికి చదువే మార్గం..**
- **జ్యోతి బా పూలే స్ఫూర్తిని తీసుకుని విద్యార్థులు చట్టసభల్లోకి రావాలి.. డాక్టర్లు, ఇంజనీర్లు కావాలి..**
- **నాణ్యమైన విద్యను అందించే బాధ్యత నాది..**
- **నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించే బాధ్యత నాది..**
- **మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా..**
- **ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు.. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలి..**
- **మహనీయుల స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన**
- **పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణబద్ధులై పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం**
- **దేశానికే ఆదర్శంగా తెలంగాణలో శాస్త్రీయంగా కులగణన**
- **రాష్ట్రంలో 56 శాతం మేర ఉన్న బడుగు, బలహీన వర్గాలు**
- **ఏడాదిలోనే 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**
- **విద్యా, సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పూలే ఆలోచనలను అమలు చేస్తున్నాం**
- **నెక్లెస్ రోడ్‌లో పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణబద్ధులై పని చేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు.సామాజిక అసమానతలను పారద్రోలి, అనగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహానుభావులు పూలే దంపతులని ఆయన కొనియాడారు. వారి విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ద్వారా



బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామన్నారు. పూలే ఆశయాలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదేనని ఆయన ఉద్ఘాటించారు.బీసీల రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయమైన గణాంకాలు అవసరమని గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ, గతంలో ఏ ప్రభుత్వమూ ఆ సాహసం చేయలేదన్నారు. కానీ, దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో శాస్త్రీయంగా కులగణన (సోషియో, ఎకనామిక్, పొలిటికల్ సర్వే) చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో బలహీన వర్గాలు 56 శాతం ఉన్నారని తేల్చామని, ఈ శాస్త్రీయ గణాంకాల ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను కేవలం 300 మందికే ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సంఖ్యను 700లకు పెంచినట్లు తెలిపారు. దశాబ్దాలుగా సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేవని సభలో ఆర్. కృష్ణయ్య ప్రస్తావించిన అంశంపై ఆయన స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఏడాది కాలంలోనే ఒక్కో భవనానికి రూ. 200 కోట్లు కేటాయించి, రాష్ట్రవ్యాప్తంగా 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్లుగా.. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకునేది వారి మార్గంలో ప్రయాణించి, వారు చెప్పిన సిద్ధాంతాలను అమలు చేసేందుకు స్ఫూర్తి పొందడానికేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఆ మహానుభావుల స్ఫూర్తి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో చాలా స్పష్టంగా కనిపిస్తోందని, వారి విగ్రహావిష్కరణలో పాలుపంచుకునే అవకాశం రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారన్న ఆరోపణలపై సీఎం సమాధానం చెప్పాలి

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి శాసనపక్ష నాయకులు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదనే భయంతో ముఖ్యమంత్రి, మంత్రులు "దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అన్న ధోరణిలో ఉన్నారు.

పాలన పక్కకు పెట్టి పూర్తిగా అవినీతి మాయం లో కూరుకుపోయిన ఈ ప్రభుత్వం, శుక్రవారం రోజున కాబినెట్ సమావేశం పెట్టుకుంటుంది , ఆ క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి మరియు ఆ నలుగురు మంత్రులు పై వస్తున్న ఆరోపణలపై మిగతా మంత్రులు నిలదీయాలి అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి శాసనపక్ష నాయకులు అన్నారు.

ఒక వేల ఈ అవినీతి ప్రస్తావన గురించి చర్చ జరగకుంటే , ఈ మీటింగ్ కేవలం దోచుకున్న డబ్బు పంపకాల కోసమే అని ప్రజలు భావిస్తారు .స్థానిక సంస్థలు, జిల్లా–మండల పరిషత్‌లు, జీహెచ్ఎంసీ ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తోంది .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహిస్తున్న కీలక శాఖల్లో వసూళ్లు, కమిషన్ల ఆరోపణలు తీవ్రస్థాయికి చేరాయి .

సీఎం సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన టెసరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ కంపెనీకి సుమారు ₹200 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేవలం ₹7 కోట్లకే కేటాయించారనే మీడియా కథనాలపై సీఎం వివరణ ఇవ్వాలి.లక్ష రూపాయల పెట్టుబడితో ఏర్పడి, ఉద్యోగులు కూడా లేరని చెబుతున్న కంపెనీకి విలువైన ప్రభుత్వ భూమిని ఏ ప్రాతిపదికన కేటాయించారో బహిర్గతం చేయాలి.రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్ బిల్లుల క్లియరెన్స్‌కు 10 శాతం, చిన్న కాంట్రాక్టర్ల బిల్లులకు 20 శాతం, మరికొన్ని బిల్లులకు 30 శాతం కమిషన్ అడిగారనే ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించాలి .మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ కంపెనీకి ఫీనిక్స్ సంస్థ నుంచి సుమారు ₹15,000 కోట్ల విలువైన ఆస్తులు బదిలీ అయ్యాయనే ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలి .మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను ఆధారాలతో విచారణ, దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదులు చేస్తాం .అవినీతి, కమిషన్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు ధైర్యంగా బయటకు వచ్చి ఏసీబీకి ఫిర్యాదు చేయాలి ,బాధితులకు అధికార పార్టీ నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా బీజేపీ అండగా నిలుస్తుంది.ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించడాన్ని "ద్వేషపూరిత ప్రసంగం"గా చిత్రీకరించి, Telangana Hate Speech and Hate Crime Prevention Bill, 2026 ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారు.అవినీతిని ప్రశ్నించడం ద్వేషపూరిత ప్రసంగం కాదని, ఎమర్జెన్సీని తలపించే విధంగా ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చట్టాలను బీజేపీ సహించదు.

ప్రజలు ప్రభుత్వ అవినీతిపై స్వేచ్ఛగా మాట్లాడాలని, ఆధారాలతో ఏసీబీకి ఫిర్యాదు చేయాలి.కాంట్రాక్టర్లకు ప్రభుత్వం దోచిపెడుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన ఆరోపణలపై సీఎం, మంత్రులు సమాధానం చెప్పాలి.కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నారంటే, మంత్రివర్గంలో అవినీతి ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోంది .

మీ సొంత ఏమ్మెల్యే లు , ప్రతిపక్షాలు చేసే ఆరోపణల పై మీరు ఎందుకు స్పందించడం లేదు .

బాన్సువాడకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే , రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గాల జరగడం లేదు అని వాస్తవాలను తెలియజేస్తుంది.

మంత్రులు ప్రజాసమస్యలు, అభివృద్ధి కంటే కమిషన్లు, వసూళ్లు, నోట్ల కట్టలపైనే దృష్టి పెట్టారు .

ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గం పూర్తిగా "కరప్షన్ క్యాబినెట్"గా మారింది .

కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు మొదలయ్యాయని, మరికొంత మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు త్వరలో ప్రభుత్వ అవినీతిపై బహిరంగంగా మాట్లాడతారు రాన్నున్నరోజుల్లో.

మంత్రుల అవినీతి వ్యవహారాలు త్వరలో బయటపడటం ఖాయం , అవినీతిపరులను బీజేపీ వదిలిపెట్టదు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కంపెనీ ఇల్లీగల్ క్రషర్ల మీద అసెంబ్లీ సాక్షిగా సిట్ వేస్తా అన్నారు రేవంత్ రెడ్డి మరి ఆ సిట్ గురించి ఊసు లేదు పలుకు లేదు.

ధరణి లో జరిగిన అక్రమాలమీద ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తాం అని చెప్పారు, మరి ఆ ఆడిట్ చేసారా? చేస్తే ఎం రిపోర్ట్ వచ్చిందో కూడా బయటపెట్టాలి.

రైతు భీమా ప్రీమియం కట్టక ఇప్పుడు దాన్ని కూడా ఆపేసారు ఏజెన్సీ వాళ్ళు. ఇటివంటి రైతు సమస్యల మీద కాబినెట్ మీటింగ్ పెట్టారా లేదా అక్రమంగా సంపాదించినా సొమ్ము పంపకాల గురించి మాట్లాడుకోవడానికి కాబినెట్ పెట్టారా చెప్పాలి.

మీరు ఇప్పటి దాకా అసెంబ్లీ పెట్టకుండా తప్పించుకు తిరుగుతున్నారు , మీరు తక్షణమే అసెంబ్లీ సమావేశాలు సమావేశ పరిచి రాష్ట్రంలో జరుగుతున్న ,కుంభకోణాలు , మంత్రుల పై వస్తున్న ఆరోపణలు పై చర్చ జరపాలి.




## ఆదర్శ దంపతులు పూలే విగ్రహాల ఆవిష్కరణ చరిత్రాత్మకం



- సీఎం రేవంత్ రెడ్డికి ఇందిరాశోభన్ కృతజ్ఞతలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**



భారతదేశంలో అణగారిన వర్గాలు, మహిళల విద్యా విప్లవానికి బాటలు వేసిన మహాత్మా జ్యోతిబా పూలే, క్రాంతిజ్యోతి సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం చరిత్రాత్మక పరిణామమని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ కొనియాడారు. సామాజిక సమానత్వానికి ప్రతీకలైన ఆ మహనీయులను సముచిత రీతిలో గౌరవించినందుకు ఆమె ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇందిరాశోభన్ మాట్లాడుతూ పూలే దంపతుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా బీసీల సర్వతోముఖాభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పేర్కొన్నారు.పేద, బడుగు వర్గాల బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు, ప్రవేశపెడుతున్న విద్యా పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆమె ప్రశంసించారు. పూలే దంపతుల సిద్ధాంతాలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, చేతల్లో చూపిస్తూ పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ వర్గాల ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటారని ఇందిరాశోభన్ స్పష్టం చేశారు.



ఈ నెల 18 వ తేదీన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు తుది పనులను పరిశీలించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి పొన్నం ప్రభాకర్

విగ్రహ ఏర్పాటు పనులు ల్యాండ్ స్కేపింగ్, బ్యూటిఫికేషన్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన మంత్రి,పీసీసీ

విగ్రహ ఏర్పాటు ముఖ్యమంత్రి పర్యటన పలు కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**



భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, అహింసా మార్గంలో సాగిన ఉద్యమాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, విద్య, ఉపాధి మరియు అభివృద్ధి అందేలా సమాజాన్ని నిర్మించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని మంత్రి తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.ప్రజలందరూ దేశ సమగ్రత, సౌభ్రాతృత్వం, సామాజిక ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి చెందిన, సమానత్వంతో కూడిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని.. సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు.

# శ్రీ అరవిందుల జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ శుభాకాంక్షలు

## శ్రీ అరవిందుల ఆధ్యాత్మిక తపస్సు, జాతీయ చైతన్యం భారత స్వాతంత్ర్యోద్యమానికి చిరస్మరణీయం

- **స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులందరికీ ఘన నివాళి – ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**
- **అరవిందుల నుంచి గాంధీజీ వరకు – లక్షలాది భారతీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 14:**

శ్రీ అరవిందుల జయంతి, భారత స్వాతంత్ర్య దినోత్సవం ఒకే రోజున రావడం భారత చరిత్రలో అత్యంత విశిష్టమైన యాదృచ్ఛికమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అరవిందుల వారికి ఘన నివాళులు అర్పిస్తూ, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ అరవిందులు భారత జాతీయోద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయులలో ఒకరని శర్మ అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలనే లక్ష్యంతో యువతలో జాతీయ చైతన్యాన్ని రగిలించిన గొప్ప జాతీయవాదిగా ఆయనను దేశం స్మరించుకుంటోందన్నారు. రాజకీయ ఉద్యమం నుంచి ఆధ్యాత్మిక సాధన వైపు ఆయన ప్రయాణం భారత చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని తెలిపారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్న శ్రీ అరవిందులు అరెస్టై జైలులో ఉన్న సమయంలో తనకు శ్రీకృష్ణుని ఆధ్యాత్మిక సాక్షాత్కారం కలిగిందని ఆయన స్వయంగా వివరించిన విషయాన్ని శర్మ గుర్తుచేశారు.


ఆ అనుభవం అనంతరం తన జీవితానికి మరింత విశాలమైన ఆధ్యాత్మిక, మానవతా లక్ష్యం ఉందనే భావనతో ఆయన తన జీవన మార్గాన్ని మార్చుకున్నారని తెలిపారు. రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు మానవుని అంతర్గత పరివర్తన, ఆధ్యాత్మిక వికాసం కూడా అవసరమని శ్రీ అరవిందులు ప్రపంచానికి సందేశం ఇచ్చారని అన్నారు.తరువాత పాండిచ్చేరిలో ఆధ్యాత్మిక సాధనకు అంకితమైన శ్రీ అరవిందుల ఆశ్రమం ఏర్పడి, భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక అన్వేషకులకు స్ఫూర్తి కేంద్రంగా నిలిచిందని శర్మ పేర్కొన్నారు. శ్రీ అరవిందుల తత్వం భారతీయ ఆధ్యాత్మికతను విశ్వ మానవతా దృక్పథంతో అనుసంధానించిందన్నారు. ఆయన రచనలు, ఆలోచనలు, యోగ సాధన, మానవ పరిణామంపై చేసిన తాత్విక చింతన ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ప్రభావితం చేశాయని తెలిపారు.

### స్వాతంత్ర్యం ఒక్కరి త్యాగ ఫలితం కాదు

భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించడం వెనుక అనేక దశాబ్దాల పోరాటం, వేలాది మంది త్యాగాలు, లక్షలాది ప్రజల భాగస్వామ్యం ఉన్నాయని పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఒక్క నాయకుడి లేదా ఒక్క సంస్థ కృషిగా చూడటం చరిత్రను సంకుచితం చేయడమే అవుతుందని పేర్కొన్నారు.1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుంచి 1947 వరకు భారతీయుల పోరాటం అనేక రూపాల్లో కొనసాగిందన్నారు. మంగళ్ పాండే, రాణి లక్ష్మీబాయి, తాంత్యా టోపే, బహదూర్ షా జఫర్ వంటి 1857 వీరుల పోరాటం తరువాతి తరాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు.

అలాగే దాదాభాయ్ నౌరోజీ, బాల గంగాధర్ తిలక్, లాలా లజపత్ రాయ్, బిపిన్ చంద్ర పాల్, గోపాలకృష్ణ గోఖలే వంటి నాయకులు జాతీయ చైతన్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారని శర్మ తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడిన తరువాత దేశవ్యాప్తంగా రాజకీయ చైతన్యం విస్తరించిందన్నారు.శ్రీ అరవిందులు, లాలా లజపత్ రాయ్, బాల గంగాధర్ తిలక్ వంటి జాతీయవాదుల నుంచి మహాత్మా గాంధీ నాయకత్వంలోని అహింసా ఉద్యమాల వరకు స్వాతంత్ర్య పోరాటం అనేక దశలను దాటిందన్నారు.

### మహాత్మా గాంధీ నాయకత్వం – ప్రజా ఉద్యమానికి కొత్త శక్తి



మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్యోద్యమాన్ని సామాన్య ప్రజల ఉద్యమంగా మార్చారని శర్మ అన్నారు. చంపారన్ సత్యాగ్రహం, ఖేడా సత్యాగ్రహం, అహ్మదాబాద్ కార్మిక ఉద్యమం, అసహకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, వ్యక్తిగత సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి పోరాటాల ద్వారా కోట్లాది మంది భారతీయులను స్వాతంత్ర్య సంగ్రామంలో భాగస్వాములను చేశారని తెలిపారు.1942లో మహాత్మా గాంధీ ఇచ్చిన "క్విట్ ఇండియా" పిలుపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అపూర్వమైన ప్రజా ఉద్యమాన్ని సృష్టించిందన్నారు. ఆ ఉద్యమంలో అనేక మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు జైళ్లకు వెళ్లి త్యాగాలు చేశారని గుర్తుచేశారు.

### పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ – ఆధునిక భారత నిర్మాణానికి పునాది

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యోద్యమంలో దీర్ఘకాలం పోరాడి, స్వతంత్ర భారతదేశపు తొలి ప్రధానమంత్రిగా ప్రజాస్వామ్యం, లౌకికవాదం, శాస్త్రీయ దృక్పథం, పారిశ్రామికీకరణ, విద్యా రంగాల అభివృద్ధికి పునాదులు వేశారని శర్మ అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో ఆయన అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారని, భారతదేశ భవిష్యత్తుపై లోతైన ఆలోచనలు చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణానికి నెహ్రూ అందించిన సేవలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు.

### సర్దార్ వల్లభభాయ్ పటేల్ – జాతీయ సమైక్యతకు ప్రతీక

స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని శర్మ అన్నారు. ఆయన దృఢమైన నాయకత్వం భారతదేశ రాజకీయ ఏకీకరణకు బలమైన పునాది వేసిందన్నారు.

### భగత్ సింగ్ – యువతకు స్ఫూర్తి

భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి యువ విప్లవకారులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారని శర్మ పేర్కొన్నారు. వారి ధైర్యం, దేశభక్తి, త్యాగం భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.భగత్ సింగ్ వంటి విప్లవకారుల త్యాగాలను గౌరవించడం అంటే స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్కరినీ స్మరించుకోవడమేనని తెలిపారు.

### అన్ని వర్గాల సమిష్టి పోరాటమే స్వాతంత్ర్యం

భారత స్వాతంత్ర్య సంగ్రామం ఒకే ప్రాంతానికి, ఒకే మతానికి, ఒకే కులానికి లేదా ఒకే వర్గానికి పరిమితమైన ఉద్యమం కాదని పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, మహిళలు, యువత, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మేధావులు, సామాజిక నాయకులు తమ తమ మార్గాల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.

అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి ప్రాంతీయ వీరుల పోరాటాలు కూడా భారత స్వాతంత్ర్య చరిత్రలో గౌరవప్రదమైన స్థానాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. దక్షిణం నుంచి ఉత్తరం వరకు, తూర్పు నుంచి పడమర వరకు భారతదేశం మొత్తం స్వాతంత్ర్య ఆకాంక్షతో ఏకమైందన్నారు.

### ఆగస్టు 15 – రెండు చారిత్రక మహత్తర సందర్భాల రోజు

ఆగస్టు 15 భారతదేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన రోజు అని శర్మ అన్నారు. 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దాటిన అనంతరం ఆగస్టు 15న భారతదేశం స్వతంత్ర దేశంగా అవతరించిందని తెలిపారు. అదే రోజు శ్రీ అరవిందుల జన్మదినం కావడం చారిత్రకంగా ఎంతో ప్రత్యేకమైన విషయమన్నారు.

శ్రీ అరవిందులు తన జీవితాన్ని భారతదేశ ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి, మానవ చైతన్య వికాసానికి అంకితం చేశారని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి కూడా జాతీయ బాధ్యత, ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మికత, మానవతా విలువలను గుర్తుచేస్తున్నాయని అన్నారు.

### హనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాన్ని నిర్మించాలి

స్వాతంత్ర్యం మనకు ఉచితంగా లభించలేదని, దాని వెనుక అసంఖ్యాకమైన త్యాగాలు, జైలు జీవితాలు, కుటుంబాల బాధలు, ప్రాణత్యాగాలు ఉన్నాయని పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కలల భారతదేశాన్ని నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, లౌకికవాదం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను కాపాడుతూ దేశాన్ని మరింత బలమైన ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీ అరవిందుల జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, భారత స్వాతంత్ర్యోద్యమంలో అమరులైన ప్రతి మహనీయుడిని స్మరించుకుంటున్నానని తెలిపారు.

మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, శ్రీ అరవిందులు, భగత్ సింగ్, లాలా లజపత్ రాయ్, తాంత్యా టోపే తదితర అనేక మంది మహనీయుల త్యాగాలు, పోరాటాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

శ్రీ అరవిందుల జయంతి సందర్భంగా, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణతో పాటు దేశ ప్రజలందరికీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

"స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం – రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం – సమైక్య, సమానత్వ, ప్రజాస్వామ్య భారతదేశ నిర్మాణానికి పునరంకితం అవుదాం."



పి. ప్రసన్న కుమార్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)

# రాజీవ్ గాంధీ సద్భావనా జ్యోతి యాత్ర దేశ సమైక్యతకు ప్రతీక

## గాంధీ భవన్‌లో రాజీవ్ గాంధీ సద్భావనా జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 14:**

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి స్మృతికి, ఆయన దేశానికి చేసిన సేవలకు నివాళిగా నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ సద్భావనా జ్యోతి యాత్ర సందర్భంగా ఈరోజు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన జ్యోతి కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సలహాదారు గౌరవ వి.హన్మంతరావు గారు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ గారు దేశ సమైక్యత, సద్భావన, లౌకికత, ఆధునిక భారత నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన రాజీవ్ గాంధీ గారి సేవలను భారత ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని అన్నారు.రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేయడం, యువతకు ఆధునిక విద్యా అవకాశాలను విస్తరించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లే దిశగా సంస్కరణలకు శ్రీకారం చుట్టడం వంటి అనేక కీలక కార్యక్రమాలు చేపట్టారని ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ గారి కుటుంబం దేశానికి చేసిన త్యాగాలు కూడా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన అన్నారు.

ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి నాయకులు దేశ సమైక్యత కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారని, అలాంటి కుటుంబం దేశానికి చేసిన సేవలను ప్రతి భారతీయుడు గుర్తు చేసుకోవాల్సిన



అవసరం ఉందన్నారు.

### 30 ఏళ్లకు పైగా సద్భావన సందేశం

రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదని, మత సామరస్యం, జాతీయ సమైక్యత, సోదరభావం, శాంతి, లౌకిక విలువల పరిరక్షణకు ప్రతీకగా కొనసాగుతున్న ఉద్యమం అని పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు.1990లో రాజీవ్ గాంధీ స్వయంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సద్భావనా యాత్రకు చారిత్రక ప్రాధాన్యత ఉందని ఆయన గుర్తుచేశారు. ఆ యాత్ర చార్మినార్ నుంచి ప్రారంభమై మొజాంజాహీ మార్కెట్, సుల్తాన్‌బజార్ తదితర ప్రాంతాల మీదుగా సికింద్రాబాద్‌లోని గాంధీ విగ్రహం వరకు సాగిందని చారిత్రక రికార్డులు పేర్కొంటున్నాయి. అదే స్ఫూర్తితో నేటికీ రాజీవ్ గాంధీ సద్భావనా జ్యోతి యాత్రను నిర్వహిస్తూ "దేశం ముందు – వ్యక్తి తరువాత, ఐక్యత ముందు – విభేదాలు తరువాత" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు.రాజీవ్ గాంధీ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అంటే కేవలం ఆయనను స్మరించుకోవడం మాత్రమే కాదని, ప్రతి భారతీయుడి హక్కులను గౌరవించడం, మత సామరస్యాన్ని కాపాడటం, యువతకు అవకాశాలు కల్పించడం, దేశ ప్రజాస్వామ్య మరియు లౌకిక విలువలను పరిరక్షించడం అని ప్రసన్న కుమార్ శర్మ అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో విద్వేషాలకు, విభజన రాజకీయాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సోదరభావంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు."రాజీవ్ గాంధీ గారి జ్యోతి కేవలం ఒక దీపం కాదు; అది దేశ ఐక్యతకు, సద్భావనకు, లౌకికతకు, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీక. ఆ జ్యోతిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలి. రాజీవ్ గాంధీ గారి ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది" అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,లైబ్రరీ చైర్మన్ రియాజ్ గారు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా తిరంగా ర్యాలీ

- భారీగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 14:**



80వ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను జాతీయ జెండా ప్రాముఖ్యత దేశభక్తి జాతీయ సమైక్యత గురించి వివరించారు .ఈ సందర్భంగా రాజకీయ నాయకులు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్రం లభించిందని అన్నారు వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని దేశ ఐక్యతను కాపాడుతూ భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ భారతదేశం యొక్క ప్రాముఖ్యతను కాపాడుకుంటూ వారి త్యాగాల తోటి ఏర్పడ్డ భారత స్వాతంత్రాన్ని ప్రజలకు సేవ చేయాలనే వికసిత్ భారత్ అనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు అని అన్నారు.యువత విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని విద్యతో పాటు దేశభక్తి క్రమశిక్షణ సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని నాయకులు సూచించారు తిరంగా ర్యాలీ ద్వారా దేశభక్తి జాతీయ సమైక్యత ఐక్యత భావాన్ని ప్రజలలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యం అని తెలిపారు . యొక్క ర్యాలీ సందర్భంగా భారత్ మాతాకీ జై వందేమాతరం వంటి దేశభక్తి నినాదాలతో చౌటుప్పల పట్టణం మార్మోగింది విద్యార్థులు ఉపాధ్యాయులు జకీ య నాయకులు ,ఉత్సాహభరిత భాగస్వా మ్యంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు .ఈ యొక్క తిరంగా ర్యాలీకి చౌటుప్పల పట్టణం లోని కళాశాల యాజమాన్యాలు , స్కూల్ యాజమా న్యాలు తమ విద్యార్థుల తోటి పెద్ద ఎత్తున సుమారు 2000 మంది విద్యార్థుల తోటి పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ సీనియర్ నాయకులు రమణగోని శంకరయ్య జిల్లా ఉపాధ్యక్షులు సాగచంద్రశేఖర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కల రాజు యాదవ్ ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకుని మల్లేశం యాదవ్ ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్ బీజేవైఎం సీనియర్ నాయకులు దిండు భాస్కర్ పబ్బు వంశీ చింతపల్లి వినయ్ రెడ్డి పందుల శరత్ వరగంటి భాను ప్రకాష్ గౌడ్ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి గుండ్ల శంకరయ్య మన్నే ప్రతాపరెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ రీక్కల సుధాకర్ రెడ్డి కాయతి రమేష్ బాతరాజు సత్యం సర్పంచులు తంగళ్ళ వెంకటేశం నందగిరి వెంకటేశం కౌన్సిలర్లు ఉపసర్పంచులు బోయ సదానందం చెరుకు శివ గుండెబోయిన వేణు వంగాల రమాకాంత్ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ బాలరత్నం కంచర్ల వెంకట్ రెడ్డి వనం ధనంజయ ఉప్మాగుల నాగరాజు లగ్గొని పాండు కానుగు శేఖర్ కడారి నందకిషోర్ గుండె పల్లి వెంకటరెడ్డి ప్రజలు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన దేశభక్తి... వందేమాతరం... భారత్ మాతాకీ జై...!

- కరీంనగర్‌లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' భారీ తిరంగా ర్యాలీ
- తెలంగాణ చౌక్ నుండి రామ్‌నగర్ వరకు దేశభక్తి నినాదాలతో కోలాహలంగా సాగిన ర్యాలీ – పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, విద్యార్థులు

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 14:**




భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ★'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీని జిల్లా అధ్యక్షుడు ★సాయిని మల్లేశం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ రామ్‌నగర్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. వేలాది మంది కళాశాల విద్యార్థులు, యువకులు, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని దేశభక్తిని చాటుతూ ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ మొత్తం 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం', 'జై హింద్' నినాదాలతో మార్మోగిపోయింది. త్రివర్ణ పతాకాల రెపరెపలతో కరీంనగర్ వీధులు దేశభక్తి ఉత్సాహంతో నిండిపోయాయి. యువతలో జాతీయ భావాలను, దేశంపై మమకారాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మరియు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడిలో జాతీయ భావాలను ఇనుమడింపజేసే గొప్ప ఉద్యమమని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను, స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు జాతీయ జెండా నీడన ఒక్కటవ్వాలని, జాతీయ జెండా గౌరవాన్ని కాపాడుతూ దేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరారు.ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ భారీ తిరంగా ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల విద్యార్థులు, యువత, పార్టీ శ్రేణులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల, జోన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం






**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 14:**

కిమ్స్ కాలేజీలో పోలీస్ ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ తరపున పాల్గొని నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఈగల్ టీం డీఎస్పీ ఉపేందర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, కిమ్స్ కాలేజ్ వైస్ చైర్మన్ సాకేత్ రామారావు, మిషన్ వాత్సల్య సిబ్బంది సాదినేని రమేష్, స్వప్న, త్రీ టౌన్ సీఐ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**హయత్‌నగర్, వెలుతురు ఆగస్టు 14:**





80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహ భారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులను అందజేశారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, ఇతర రంగాల్లో విద్యార్థులు రాణించాలని ముఖ్య అతిథులు సూచించారు. కార్యక్రమంలో హయత్‌నగర్ మండల్ సిటిజన్స్ ప్రెసిడెంట్ నక్క దర్శన్ గౌడ్, ఎం. చంద్రయ్య, ఎం.డి. బుర్హానుద్దీన్, బీజేపీ సీనియర్ నాయకుడు పసుమల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు శంకరనారాయణ జెమ్ డిక్షనరీ వంటి విద్యా సంబంధిత పుస్తకాలను అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్, ఉపాధ్యాయ బృందం, స్నేహ భారతి అధ్యక్షులు టిఎన్ దాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సేవా భారత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

- పట్టణాభివృద్ధిపై మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 14:**




ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు అ ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సం దర్భంగా మాట్లాడుతూప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రాథ మిక లక్ష్యమని క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా అన్నిశాఖలు సమన్వయంతో పనిచే యాలని మున్సిపల్ అధికారులకు సూచించారు తొర్రూర్ లోని క్యాంపుకార్యాలయంలోఆదిభట్ల సర్కిల్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహిం చారు పారిశుద్ధ్యం తాగునీరు రహదారులు డ్రైనేజీ ఆక్రమణలు సంక్షేమ పథకాల అమలు తీరు పనుల పురోగతిపై అధికారులతో ఆయన ఆరాతీశారు పట్టణాభివృద్ధిపై ఈసందర్భంగా మల్ రె డ్డి రంగారెడ్డి దిశానిర్దేశం చేశారు కాలనీల్లో పారిశుధ్య నిర్వహణ చెత్త సేకరణను ప్రభుత్వం నిర్దే శించిన రీతిలో మరింత సమర్థవంతంగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు తాగునీటి సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్న ఆయన వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలు నాలాల పూడికతీతను వేగవంతం చేయాలని చెప్పారు దెబ్బతిన్న రోడ్లు గుంతల మరమ్మతులను తక్ష ణమే పూర్తి చేసి వీధిదీపాలు పనిచేయని ప్రాంతాల్లో వెంటనే ఏర్పాటు మరమ్మతులు చేయాల న్నారుప్రభుత్వ భూమి కబ్జాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు ప్రజల నుంచి వ చ్చిన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని అభివృద్ధి పనులను నాణ్యతతోనిర్ణీత గడు వులో పూర్తిచేయాలని సూచనలు చేశారు ఈసమావేశంలో ఆదిభట్ల తుర్కయంజాల్ జోనల్ డీ సీ సత్యనారాయణరెడ్డి ఇబ్రహీంపట్నం కమిషనర్ సుదర్శన్ టీపీవోలు.టీపీఎస్ లు పారిశుద్ధ్య విభాగం ఇన్ స్పెక్టర్ వనజ వార్డు ఆఫీసర్లు ఏఈలు డీఈలు.కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దాద్‌పల్లి పంచాయతీ కార్యాలయానికి బీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఫర్నిచర్ అందజేత

- ఫర్నిచర్ పంపిణీ చేసిన బిఆర్ ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు
- మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, గ్రామసర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్

**మంచాల వెలుతురు ఆగస్టు 14:**



మంచాల మండలం దాద్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాని కి మహిళా సంఘాలకార్యాల యాలకు బి ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు వివిధ అవసరాలకు అవసరపడేఫర్నిచర్ ను అందజేసిన బిఆర్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు మంచి నీటిశుద్ధి కేంద్రంఏర్పాటుకు హా మీఇవ్వడం జరిగింది సందర్భంగా మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌ డ్ దాద్ పల్లి గ్రామ సర్పంచ్ నేనానేనావత్ శాంతి రాజు నాయక్ బి ఆర్‌ఆర్ ఫౌండేషన్ సేవలు మారుమూల గ్రామమైన దాద్ పల్లి గ్రామనికి అందించినందుకు బిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కావేటి నర్సింగరావు వార్డు సభ్యులు నేనావత్ పార్వతి నేనావత్ రాజేందర్ గ్రామ మహిళా సంఘాల సభ్యులు విబీకే నేనావత్ సునీత మాజీ వార్డ్ సభ్యులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌లో దేశభక్తి సందడి

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 14 :**



శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 14 : మండల పరిధి దొంతాన్పల్లిలో గల ఐఎఫ్‌హెచ్‌ఈలోని ఐసీఎఫ్ఏఐ లా స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా శ్రీకారం చుట్టారు. మెరాకి కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం దేశభక్తి, ఐక్యత, జాతీయ గర్వంతో ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డా.) ఎ. వినయ్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ (డా.) ఎస్. విజయలక్ష్మి, డీన్ ప్రొఫెసర్ (డా.) ప్రతాప్ రెడ్డి, అసిస్టెంట్ డీన్ డా. ఎ. అరుణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంగీతం, నృత్యం, వెస్ట్రన్ సోలో, గ్రూప్ ప్రదర్శనలు, స్కిట్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ప్రదర్శనల్లో స్వాతంత్ర్యం, జాతీయ ఐక్యత, దేశభక్తి, బాధ్యతాయుత పౌరసత్వం వంటి అంశాలను ప్రతిబింబించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డా.) ఎ. వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యత, బాధ్యతాయుత పౌరసత్వం, దేశ నిర్మాణం పట్ల నిబద్ధతను పెంపొందించుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ (డా.) ఎస్. విజయలక్ష్మి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ, స్వేచ్ఛతో పాటు ప్రతి పౌరుడిపై ఉన్న బాధ్యతలను గుర్తుచేశారు. మెరాకి క్లబ్ కోఆర్డినేటర్ డా. రేణు బాలా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చింత స్థిత, సారా ప్రీతిక, స్వేజన్ రావూరి కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకంగా పాల్గొన్నారు. విద్యతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ విలువలను పెంపొందించడంలో సంస్థ చూపుతున్న నిబద్ధతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.




# 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు: డా. అజ్మత్ ఖాన్



మంచాల వెలుతురు ఆగస్టు 14: మంచాల మండలం టీఎస్ యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ ఉపాధ్యాయులకు 80వ స్వాతంత్ర్యది నోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు విలేకరులతోఅజ్మత్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమానత్వం స్వేచ్ఛ న్యాయం గౌరవంతో జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతంలెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశప్రజలందరూ 80వ స్వాతంత్ర ది నోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు మనదేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది విద్యార్థుల్లో దేశభక్తి శాస్త్రీయ దృక్పథం సామాజిక బాధ్యత రాజ్యాంగ వి లువలను ప్రధాన బాధ్యతగా స్వీకరించి పనిచేస్తున్నారన్నా రు ప్రభుత్వ విద్యను బలోపేతం ప్రతి పేద మధ్యతరగతి విద్యార్థికి నాణ్య మై న విద్య అందించడమే నిజమైన దేశ సేవ అని ఆయన అన్నారు ఉపాధ్యాయుల హక్కులు విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ విద్యావ్యవస్థ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతరం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతూ ముందుకు సాగుతోంది ఈస్వాతంత్ర్య దినోత్సవంసందర్భంగా విద్యబలమైన సమాజం బలమైన భారతదేశం అనే సంకల్పంతో ముందుకు సాగుదాం అని ఆయన పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతీఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ వెలుతురుఆగస్టు 14:**



అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుడికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను శుక్రవారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్ లకు చెందిన నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షణకై నిరంతరం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అని, అర్హులైన ప్రతీ ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ఎల్వోసీ దరఖాస్తు దారుల వివరాలు :-**

130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం సుందర్ నగర్ కు చెందిన టీ.కవిత భర్త టీ. శివ శంకర్ అనే దరఖాస్తుదారురాలికి రూ.1,50,000/– , 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూన నగర్ కాలనీకి చెందిన లబ్ధిదారుడు బి.వెంకటేష్ తండ్రి రాములు రూ. 1,10,000/– , సీఎంసీ దుండిగల్ సర్కిల్ చర్చ్ గాగిల్లాపూర్ కు చెందిన గాలి జీవన శిల్ప తండ్రి గాలి రాజారెడ్డి కు చెందిన లబ్ధిదారురాలు రూ. 1,35,000/–అందచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు కిషోర్ చారి, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, రమణా రెడ్డి, బొంబాయి శ్రీను, ఆంజనేయులు, మధుకర్ రెడ్డి, డీజే రమేష్, జయం చారి, శివా గౌడ్, దిలీప్, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో యంగ్ విడోస్ పెరగడానికి తాగుడే కారణం

- గ్రామాల అభివృద్ధిలో వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది
- గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు సమయ పాలన పాటించాల్సిందే
- మునుగోడు మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధి సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు ఆగస్టు 14:**

గ్రామాలు అభివృద్ధి జరగాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అది సాధ్యమవుతుందని, గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడీ భవనం, పాఠశాల భవనం, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవనాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగానే నిర్మాణం చేపట్టాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు. నూతన సర్పంచులు ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా మునుగోడు లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి పాల్గొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి రిపోర్టు ను అధికారులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన జరగాలంటే ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు..విద్యుత్తు, ఇందిరమ్మ గృహాలు పెన్షన్లు, వ్యవసాయం, రోడ్లు, రెవెన్యూ, తదితరు అంశాలపై చర్చించారు.... 90 శాతం అనారోగ్యానికి కారణం మనం త్రాగే నీరని గ్రామాలలో త్రాగునీరు కోసం, బోరు నీరు కోసం విడివిడిగా వాటర్ ట్యాంకులు మైంటైన్ చేస్తున్నారా లేదా అని అధికారులు అడిగి తెలుసుకున్నారు... కచ్చితంగా వేరువేరు ట్యాంకులను మైంటైన్ చేయాల్సిందేనని అధికారులను ఆదేశించారు

**రెండున్నర సంవత్సరాలు ప్రయత్నిస్తే అభివృద్ధి పనులు సర్పంచులు అభివృద్ధి పనులకు సహకరించాలి**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 400 రోడ్లు వస్తున్నాయని, ఇప్పటికే చాలా రోడ్ల అభివృద్ధి జరుగుతుందని,, అభివృద్ధికి పార్టీలకతీతంగా సర్పంచులు సహకరించాలన్నారు... గ్రామాలలో చిన్నతనంలోనే వితంతువులు అవుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతుందని దీనికి ప్రధాన కారణం తాగుడే అన్నారు.. బెల్ట్ షాపుల నిర్మూలన తో మునుగోడులో కొంత తగ్గిందని, అక్కడక్కడ చాటుమాటుగా అమ్ముతున్న వాళ్లను కూడా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు..జనాభా ఎక్కువగా ఉన్న గ్రామపంచాయతీలు జనాభా మధ్యస్థంగా ఉన్న గ్రామపంచాయతీలు జనాభా తక్కువగా ఉన్న గ్రామపంచాయతీలకు భవనాల నిర్మాణాల లో వ్యత్యాసం ఉంటుందని జనాబాకు తగ్గట్టుగా నిధుల కేటాయింపు జరపాల్సి ఉందన్నారు... గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ముందుగా గ్రామపంచాయతీ సెక్రటరీలు బాగా పనిచేయాలని, సెక్రటరీలు సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందేనని, సమయపాలన పాటించని వారు ఈ నియోజకవర్గంలో పని చేయాల్సిన అవసరం లేదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో పాటు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, అందరు మార్కెట్ కమిటీ చైర్మన్ తోటి నారాయణ,మండల ప్రత్యేక అధికారి డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఎమ్మార్వో నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల మండలాధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు, సానిటరీ మెటీరియల్ పంపిణీ




**రామన్నపేట వెలుతురు ఆగస్టు 14:**

ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పనిచేస్తున్న సిబ్బందికి నూతన దుస్తులు మరియు అవసరమైన సానిటరీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ గర్దాసు విక్రమ్ పేర్కొన్నారు. సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో రక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నూతన దుస్తులు, గ్లౌజులు, మాస్కులు తదితర సానిటరీ సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా ఉంచేందుకు సిబ్బందితో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, వార్డు సభ్యులు కంబాలపల్లి సత్తయ్య, రాధారపు మహేశ్, వరికుప్పల స్వామి, నాగలక్ష్మిరాజు ,కప్పల మంగమ్మ రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పాలకవర్గ సభ్యులు నిజాయితీగా పని చేయాలి

- భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- మీరు నిజాయితీగా పని చేయండి మీ సమస్యలు నేను పరిష్కరిస్తా
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 14:**



చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని చైర్మన్, ధర్మ కర్తలను అభినందించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు. ఆలయానికి వచ్చిన గౌరవ ఎమ్మెల్యేకు పూర్ణకుంభం వేదమంత్రాలతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు పాలక మండలి సభ్యులు దేవుడి విషయంలో నిజాయితీగా పని చేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు.



# రామన్నపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 14:**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణంలో తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, గోపగోని ధర్మరాజు, మధ్యలపురి ఐలయ్య జల్లా లక్ష్మీనారాయణ సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ రేపాక లింగస్వామి, గన్నెబోయిన మధు, బిజెపి నాయకులు సురివి హరిబాబు రాపోలు, రమేష్ సింగూ ,శంకర్ రెడ్డి, మచ్చ మహేష్, భైరబోయిన రమేష్ ఐలాపురం అశోక్, ఏ నూతల సురేష్, పొట్టబత్తుల వెంకటేష్, చిన్నపాక స్వామి, అశోక్, వీరముల సత్యనారాయణ, గొరిగే గణేష్ ఈ కార్యక్రమంలో రామన్నపేట జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ మదర్ తెరిసా హైస్కూల్, వివేకానంద హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయవాద ఐక్యతకి నిర్వచనంగా నిలిచారు.

# బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ యాత్ర ర్యాలీ

**మోత్కూర్, ఆగష్టు 14,వెలుతురు :**



బీజేపీ ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగ యాత్ర" లో భాగంగా ఈరోజు మోత్కూర్ టౌన్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీని రైల్వే బోర్డ్ మెంబర్ కొనతం నాగార్జున రెడ్డి జాతీయ జెండా ఊపి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బయని చంద్రశేఖర్, టౌన్ అధ్యక్షులు చాడ మంజులారెడ్డి సీనియర్ నాయకులు గౌర్ శ్రీనివాస్ గుప్తా, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, బొట్టు అబ్బయ్య, ప్రధాన కార్యదర్శులు జినుకుల దశరథ ముదిరాజ్, అన్నెపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరాఠి విజయలక్ష్మి, కందుకూరి ప్రకాష్ ఆరే శ్రీనివాస్, చేకూరి మల్లేశం, కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్, నాయకులు ముత్తినేనీ తిరుమలేష్, నిలిగొండ మచ్చగిరి, నల్ల మాసిరెడ్డి, శ్రీనివాస్, బద్దం మహేందర్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్




**రావన్నపేట వెలుతురు ఆగస్టు 14:**

మండలం గ్రామం బోగారం భువనగిరి పట్టణ కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో బోగారం గ్రామానికి చెందిన మేడి మురళీకృష్ణ ,స్వప్న దంపతుల కుమార్తెల బర్త్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఇట్టి కార్యక్రమంలో ఐదో వార్డ్ మెంబర్ నేరటి మానస, సురేష్ యాదవ్, గుంజు ఆంజనేయులు, మేడి కృష్ణ, కొక్కుల శంకర్ ,మేడి సుమన్, మేడి శంకర్, చింతల శ్రీను, మేడి ముత్తమ్మ, మేడి వనజ, రత్నం లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముసిపట్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**మోత్కూర్, ఆగష్టు 14,వెలుతురు :**



మోత్కూర్ మండలం ముసిపట్ల గ్రామంలోని 4వ వార్డు ఎస్సీ కాలనీలో 16.5 అడుగుల వెడల్పుతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు . కాలనీలో రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు,గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నోముల అంజయ్య, వార్డు సభ్యులు తొంట నరేష్, బుషిపాక అఖిల, బిక్షం, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కెమిడి సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరసానీపల్లి సందీప్, మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, మధు, కిష్టయ్య, మహేష్, వంశీ, యాదగిరి, యాదయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రపంచ స్థాయి క్షేత్రంగా యాదగిరిగుట్టను అభివృద్ధి చేయడమే లక్ష్యం

- వైటిడి ధర్మకర్తల మండలి స్పష్టీకరణ
- యాదగిరిగుట్టలో వైటిడి ట్రస్ట్ బోర్డు రెండవ సమావేశం నిర్వహణ
- పలు కీలక నిర్ణయాలు , తీర్మానాలకు ట్రస్ట్ బోర్డు ఆమోదం
- దేవస్థానంలో పలు అభివృద్ధి పనులను సొంత ఖర్చులతో చేసేందుకు చైర్మన్ తో సహా ముందుకు వచ్చిన పలువురు బోర్డు సభ్యులు
- చైర్మన్ డాక్టర్ మన్నె సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన వైటిడి ట్రస్ట్ బోర్డు సమావేశం

**యాదగిరిగుట్ట ( వైటిడి ), ఆగష్టు 14 వెలుతురు:**




యాదగిరిగుట్ట దేవస్థానం (వైటిడి) ధర్మకర్తల మండలి రెండవ సమావేశం పట్టణంలోని ప్రెసిడెన్షియల్ సమావేశ మందిరము లో శుక్రవారం సుదీర్ఘంగా నిర్వహించారు . ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మన్ డాక్టర్ మన్నె సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొని మొత్తం 26 అంశాలతో పాటు 5 టేబుల్ అజెండా అంశాలను కూడా ఆమోదించారు. సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు, ఆమోదించిన తీర్మానాలను వైటిడి చైర్మన్ డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి , ఈవో భవాని శంకర్ లు వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి... భక్తుల సౌకర్యార్థం కొండపైన పుష్కరిణి వద్ద సుమారు రూ.43.12 కోట్ల వ్యయంతో దీక్షాపరుల మండపం నిర్మించేందుకు ధర్మకర్తల మండలి సభ్యులు ఆమోదం తెలిపారు. అదేవిధంగా బాలాలయం స్థలంలో సుమారు రూ.9.87 కోట్ల వ్యయంతో నిత్య కళ్యాణ మండపం , రాయిగిరి వద్ద ప్రస్తుత ఆర్చ్ స్థానములో భారీ ఆర్చ్‌ను సుమారు రూ.3.16 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ఆమోదించారు. ఈ కళ్యాణ మండపాన్ని, భారీ ఆర్చ్‌ను ధర్మకర్తల మండలి చైర్మన్ డా. ఎమ్.సత్యనారాయణ రెడ్డి తన స్వంత ఖర్చులతో నిర్మించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. దేవస్థానం పరిసర ప్రాంతంలో వేద పాఠశాల, విశ్వవిద్యాలయం మరియు 40 ఎకరాలలో మోడల్ గోశాల ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదం స్వీకరించే భక్తుల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 1,500 మంది నుండి 2,000 మందికి పెంచేందుకు పరిశుభ్రత , ప్రమాణాలతో కూడిన అన్న ప్రసాదాలను తయారు చేయడానికి అవసరమైన పరికరాలను రూ.18 లక్షలతో టెండరు ద్వారా కొనుగోలు చేయడానికి ఆమోదించారు. ప్రముఖ దేవాలయాలలో అమలులో ఉన్న విధానాలను అనుసరించి యాదగిరిగుట్ట దేవస్థానంలో కూడా టీసీఎస్ సంస్థ సహకారంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆన్‌లైన్ సేవలు, ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ తదితర సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నారు. విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా దేవస్థానం అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు ప్రణాళిక పత్రాన్ని తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. దేవస్థానంలో ఆర్థిక క్రమశిక్షణ, పనుల నాణ్యత, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత , దేవస్థాన ఆస్తుల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రత్యేక సబ్‌కమిటీలు, కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. దేవస్థానముపై పడు ఆర్థిక భారము తగ్గించుటకు దేవస్థాన భవన సముదాయములపై, పార్కింగ్ స్థలములో 4 మెగా వాట్లతో సోలార్ గ్రిడ్ లను ఏర్పాటు చేసేందుకు మండలి ఆమోదించింది. దేవస్థానం పరిసర ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో గరుడాళ్వార్, యాద బుషి, శ్రీ రామానుజులు, ప్రహ్లాదుడు , శ్రీ ఆంజనేయ స్వామి వారి రాతి విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. వయోవృద్ధులు, మహిళలు చిన్నపిల్లల సౌకర్యార్థం కొండకింద దేవస్థానం అద్దె గదుల సమీపంలో రెండవ కళ్యాణకట్టను రూ.9 లక్షలతో నిర్మించేందుకు ఆమోదించారు. ఈ నిర్మాణాన్ని ధర్మకర్తల మండలి సభ్యులు గుండా మల్లయ్య స్వంత ఖర్చులతో చేయనున్నట్లు ప్రకటించారు. భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కొండపైన వేంచేపు మండపం పక్కన డోనార్ ఎమినిటి సెంటర్, బస్టాండ్ ఉత్తర భాగంలో పిలిగ్రిమ్ ఎమినిటి సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంత ప్రజలకు, భక్తులకు స్పష్టంగా కనిపించే విధంగా గతంలో ఉన్న మాదిరిగా ఆలయ దక్షిణ భాగంలో ఎలక్ట్రానిక్ శంఖచక్ర నామాలను లైటింగ్‌తో ఏర్పాటు చేయడానికి ధర్మకర్తల మండలి ఆమోదించింది. ఈ లైటింగ్ వ్యవస్థను ధర్మకర్తల మండలి సభ్యులు కొణిదెల సురేఖ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. కొండపైన విష్ణు పుష్కరిణి ప్రాంతాన్ని కోతుల నుండి రక్షించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి ఆమోదించారు. ఈ సోలార్ ఫెన్సింగ్‌ను ధర్మకర్తల మండలి సభ్యులు ఈశ్వరమ్మ యాదవ్ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. భక్తుల సౌకర్యార్థం కొండకింద నుండి కొండపైకి వచ్చే మెట్ల మార్గంలో దాతల సహకారంతో షెడ్ నిర్మాణం చేపట్టేందుకు సంబందించిన ఏం.ఓ.యు. ను ఆమోదించారు. ప్రోటోకాల్ పరిధిలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన ప్రముఖులు వ్యక్తిగతంగా ఆలయాన్ని సందర్శించినప్పుడు మాత్రమే ప్రోటోకాల్ దర్శనం ఏర్పాటు చేయించాలని నిర్ణయించారు. కానీ ప్రముఖుల సిఫారసు లేఖలు , ఫోన్ సందేశముల ఆధారంగా వాహనాలు కొండపైకి ప్రవేశానికి, దర్శనం పొందేందుకు నిర్దేశించిన టిక్కెట్లను తీసుకోవాల్సి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది . అందరికీ సమానమైన అవకాశాన్ని కల్పించడంతో పాటు, దర్శన వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణ నిబంధనలు అవసరమని భావించి తీర్మానించామని బోర్డు తెలిపింది. ఈ నిర్ణయాలు తీర్మానాల ద్వారా యాదగిరిగుట్ట దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పారదర్శకమైన పరిపాలనను బలోపేతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా దేవస్థానాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా వైటిడి ట్రస్ట్ బోర్డు నిర్ణయించింది. ఉదయం ప్రారంభమైన ట్రస్ట్ బోర్డు సమావేశం సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు , తీర్మానాలకు బోర్డు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. యాదగిరిగుట్ట దేవస్థానాన్ని అన్ని విధాలుగా సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యంగా వైటిడి ట్రస్ట్ బోర్డు ప్రకటించింది.



పుట్ట హనుమంత్ (సీనియర్ జర్నలిస్ట్)

# జహీరాబాద్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ

- స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిన బీజేపీ

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**






దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీకి మాజీ ఎంపీ బీబీ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. జాతీయ జెండా దేశ గౌరవం, స్వాతంత్ర్యం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తిరంగా ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ ఐక్యత, దేశభక్తి, సమగ్రతను ప్రజల్లో మరింత పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, జిల్లా ఉపాధ్యక్షుడు గొల్ల భాస్కర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుదీర్ బండారి, సుభాష్ రెడ్డి, మల్లికార్జున్ పటేల్, అరుణ కౌలాస్, మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, తిరంగా యాత్ర కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, సోమ అనిల్, నరేష్ పాటిల్, మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, దుర్గయ్య, వైద్యనాథ్, బంటు విశ్వనాథ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు శివరాజ్ పాటిల్, సునీల్, మారయ్య, సురేష్ పూరి, మహేష్ పాటిల్, జగన్, శివ, పూజ, శ్రీకాంత్, అర్చన, శారద, గంజి మంజులత, సుదం నిర్మల, మహేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో దుర్భాషలు.. బెదిరింపుల ఆరోపణలు

- విధులు బహిష్కరించి జహీరాబాద్ న్యాయవాదుల ఆందోళన..

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**





న్యాయవాదిని వీఆర్వో దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించారని ఆరోపిస్తూ జహీరాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. బార్ అసోసియేషన్ సభ్యుడు తుల్జారాం యాదవ్‌పై వీఆర్వో లక్ష్మీనారాయణ అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ న్యాయవాదులు ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, వీఆర్వోపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తుల్జారాం యాదవ్‌ను వీఆర్వో దుర్భాషలాడి, చంపేస్తానని బెదిరించారని ఆరోపించారు. ఈ ఘటనపై మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో బార్ అసోసియేషన్ తీర్మానం చేసి జహీరాబాద్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించినట్లు శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. న్యాయవాదులపై అధికారుల అనుచిత ప్రవర్తనను సహించేది లేదని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది మొహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 14 :**

నారాయణఖేడ్ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజల ఐక్యతే దేశానికి బలమని అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజ లందరూ ఐకమత్యంతో ముందు కు సాగుతూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, దేశభక్తి స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని న్యాయవాది మొహీద్ పటేల్ పేర్కొన్నారు.



# ఖేడ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర

**నారాయణఖేడ్ ఆగస్టు 14 వెలుతురు :**



నారాయణఖేడ్ పట్నంలో భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల్లో దేశభక్తి భావనను నింపేందుకు నారాయణఖేడ్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ఘనంగా, విద్యార్థులతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. బీజేపీ నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప విచ్చేసి, జాతీయ పతాకాలతో శోభితుడైన యాత్రను ప్రారంభించి ముందుకు నడిపించారు. నారాయణఖేడ్ పురవీధుల గుండా సాగిన ఈ ప్రదర్శనలో వందలాది మంది విద్యార్థులు, యువకులు మరియు స్థానిక ప్రజలు జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకీ జై వందేమాతరం అనే దేశభక్తి నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు.మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది కోట్లాది మంది భారతీయుల ఆత్మగౌరవానికి, సార్వభౌమాధికారానికి మరియు త్యాగానికి నిలువెత్తు రూపమని అన్నారు. మన త్రివర్ణ పతాకం కింద మేధావులు, యువకులు, విద్యార్థులందరూ ఒక్కటై దేశాభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన హర్ ఘర్ తిరంగా పిలుపు దేశ సరిహద్దుల నుండి పల్లెల వరకు ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని రగిలించిందన్నారు. నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా, సాంకేతికంగా ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా ఎదుగుతోందని,భారత్ మాత ప్రపంచ గురువుగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందనే విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, దేశభక్తి, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని నాయకులు విద్యార్థులకు హితవు పలికారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ, ఓబీసీ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోణం విఠల్ జిల్లా నాయకులు విలాస్ రావు, మారుతీ రెడ్డి, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, రవి సుధాకర్, సగుణాకర్,పట్నం మాణిక్, సాయి,నాగేష్ యాదవ్ సాయిరాం నారాయణఖేడ్ పట్టణ కార్యదర్శి వెంకట్ రెడ్డి, కానికేందర్ ,గౌడ దశరథ్,ఉపాధ్యక్షులు అశోక్, లోకేష్, అశోక్, విష్ణు,ప్రవీణ్, బొమ్మ రాజు ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యజమానులు మరియు వేలాది మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తిరంగా యాత్రను దిగ్విజయం చేశారు.

**ఇట్లు**
**సిందోల్ దశరథ్**
**బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు**
**భారతీయ జనతా పార్టీ (బీజేపీ)**
**నారాయణఖేడ్ పట్టణ & మండల శాఖ,**
**సంగారెడ్డి జిల్లా.**

# మట్టితో కోటిలింగాలకు శ్రీకారం

- మహాశివరాత్రి కోసం భక్తిశ్రద్ధలతో శివలింగాల తయారీ...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వసంత విహార్ కాలనీ, దత్తగిరి కాలనీకి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో బంకమట్టితో కోటిలింగాల తయారీకి శ్రీకారం చుట్టారు. మహిళలు తమ కళా నైపుణ్యంతో వివిధ ఆకృతుల్లో మట్టి శివలింగాలను తయారు చేస్తున్నారు.మట్టి లింగాల తయారీ పూర్తయిన అనంతరం మహాశివరాత్రి సందర్భంగా వాటిని పెద్ద పరిమాణంలో పేర్చి మహా శివలింగ ఆకారంలో ఏర్పాటు చేయనున్నట్లు మహిళలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఫసల్వాది గ్రామంలోని సరస్వతి విద్యాపీఠానికి మహాశివరాత్రి నాటికి కోటిలింగాలను తయారు చేసి పంపించనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తితో పాటు కళాత్మకతను మేళవించి మహిళలు చేపడుతున్న ఈ కోటిలింగాల కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంటోంది.

# ఖేడ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్, షూలు పంపిణీ చేయాలి

- ఆగస్టు 15వ తేదీకి ముందే పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా అమలు చేయకపోవడం బాధాకరం
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ చిరంజీవి

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 14 :**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్‌లు, స్కూల్ షూలను వెంటనే పంపిణీ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఆగస్టు 15వ తేదీకి ముందే విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూలు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు వాటిని విద్యార్థులకు పంపిణీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. పేద విద్యార్థుల కు ప్రభుత్వం అందిస్తున్న వస్తువుల విషయంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు.జిల్లా స్థాయి నుంచి నారాయణఖేడ్‌కు యూనిఫామ్‌లు, షూలు పంపించినప్పటికీ వాటిని పాఠశాలలకు తరలించి విద్యా ర్థులకు అందించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా, దానిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పేద ప్రజల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి వస్తువును ఆలస్యం చేయకుండా వెంటనే అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎంఈఓతో పాటు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నారాయణఖేడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫామ్‌లు, స్కూల్ షూలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఆగస్టు 15వ తేదీకి ముందే పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని చిరంజీవి కోరారు.

**— సాతిని చిరంజీవి**
**జిల్లా కన్వీనర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్**
**సంగారెడ్డి జిల్లా**

# కోహిర్ పట్టణంలో నిర్మాణాలకు మున్సిపల్ అనుమతులు తప్పనిసరి

- గ్రామపంచాయతీ అనుమతులు ఇక చెల్లవు...
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఎలాంటి భవన నిర్మాణం చేపట్టినా మున్సిపల్ అధికారుల నుంచి చట్టబద్ధమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని మున్సిపల్ కమిషనర్ సి. శశిధర్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో గ్రామపంచాయతీ పరిధిలో పొందిన భవన నిర్మాణ అనుమతులు, ఆజ్ఞాపత్రాలు ప్రస్తుతం కోహిర్ మున్సిపాలిటీ పరిధిలో చెల్లుబాటు కావని స్పష్టం చేశారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల నుంచి అనుమతి పొందిన అనంతరం మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామపంచాయతీ అనుమతులను ఆధారంగా చేసుకుని నిర్మాణాలు చేపడితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా లేదా చెల్లుబాటు కాని అనుమతులతో నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పట్టణ ప్రజలు నిబంధనలు పాటించి మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ కోరారు.

## పెద్ద శంకరంపేటలో తిరంగా రాయాలి

**నారాయణఖేడ్ ఆగస్టు 14 వెలుతురు :**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో పెద్ద శంకరంపేట్.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేత పట్టుకొని పట్టణ పురవీధుల గుండా తిరంగా ర్యాలీ నిర్వహించారు.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలో గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా న్యూ బస్టాండ్ లమీదుగా విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాను పట్టణ పురవీధుల మీద ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.బిజే వైఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ.. బిజెపి నాయకులు అనిల్. సురేష్ సంస్కార్ విద్యాలయ కరస్పాండెంట్ సీతారామారావు అంజయ్య సుకుమారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పనులకు కాంగ్రెస్ పేర్లు పెట్టడం తప్ప కొత్తగా చేసిందేమీ లేదు

- సీఎం పర్యటనలో ఖాళీ మాటలు కాకుండా నిధులు మంజూరు చేయాలి...
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**



సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్, సంగారెడ్డి జిల్లాకు వచ్చిన ప్రతిసారీ ఖాళీ మాటలకు పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొణింటి మాణిక్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గుండప్ప, మండల అధ్యక్షుడు తట్టు నారాయణ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.గతంలో సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్‌కు వచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి, వాటి శిలాఫలకాలపై కాంగ్రెస్ పేర్లు పెట్టారని మాణిక్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. సింగూర్ నుంచి నీటిని అందించే ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జహీరాబాద్ నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.73 కోట్లు, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ.30 కోట్లు మంజూరయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిధులను నిలిపివేసిందని ఆరోపించారు. దీంతో నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందన్నారు.జహీరాబాద్ మున్సిపాలిటీకి గతంలో రూ.50 కోట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు రూ.25 కోట్ల పనులు మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన రూ.25 కోట్ల పనులు నిలిచిపోయాయని తెలిపారు. కొత్తగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు నిధులు లేకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై పలుమార్లు ప్రశ్నలు లేవనెత్తినా సంబంధిత మంత్రి 'నోట్ చేసుకుంటాం' అని చెప్పడం తప్ప సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.ఇటీవల ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి జహీరాబాద్ అభివృద్ధి పనులపై వినతిపత్రాలు సమర్పించగా, పరిశీలిస్తామని కేంద్రం స్పందించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినా, అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించినా ఎలాంటి స్పందన లేదని మాణిక్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టులకు రూ.4 వేల కోట్లు మంజూరు చేసి, లక్షా ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రేపటి పర్యటనలో ఖాళీ మాటలకు పరిమితం కాకుండా సంగారెడ్డి జిల్లాకు స్పష్టమైన అభివృద్ధి నిధులు ప్రకటించాలని కోరారు.మీడియా సమావేశంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రావి ఆకుపై వినూత్న కళ

**నారాయణఖేడ్ ఆగస్టు 14 వెలుతురు :**





నారాయణఖేడ్ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లీఫ్ ఆర్టిస్ట్ శివ కుమార్ రావి ఆకుపై అద్భుతమైన చేతి కటింగ్ ఆర్ట్‌ను రూపొందించారు. ఈ ఆకులో అశోక చక్రం, జాతీయ జెండాను పట్టుకున్న వ్యక్తి, సైనికుల ఆకృతులు, దేశభక్తిని ప్రతిబింబించే దృశ్యాలు, కోటలు–భవనాల రూపాలు ఎంతో సున్నితంగా చెక్కారు. సహజమైన రావి ఆకుపై ఇంతటి సూక్ష్మ కళను చేతితో రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వినూత్న కళను పలువురు అభినందిస్తున్నారు.

# ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

- తాగునీటి నాణ్యతలో రాజీ వద్దు – లోపాలను తక్షణమే సరిచేయాలి
- ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే నగరపాలక సంస్థ లక్ష్యం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 14:**

కరీంనగర్ నగర ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై ఇటీవల వెలువడిన వార్తలు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు మున్సిపల్ అధికారులతో కలిసి నగరానికి తాగునీటిని సరఫరా చేస్తున్న ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్‌లో జరుగుతున్న నీటి శుద్ధీకరణ ప్రక్రియ, ఫిల్టరేషన్ వ్యవస్థ, క్లోరినేషన్, నిల్వ ట్యాంకులు, శుద్ధి చేసిన నీటి నాణ్యతతో పాటు నగరానికి నీటి సరఫరా జరుగుతున్న విధానాన్ని మేయర్ స్వయంగా పరిశీలించారు.ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రంగుమారిన, మడ్డితో కూడిన నీరు సరఫరా అవుతోందన్న ఫిర్యాదులను మేయర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన తాగునీటి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. ఫిల్టర్ బెడ్ నుంచి బయటకు వెళ్లే ప్రతి లీటర్ నీరు పూర్తిగా శుద్ధి చేయబడి, నిర్ణీత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి” అని అధికారులను ఆదేశించారు.నీటి శుద్ధీకరణలో ఉపయోగించే ఆలం, క్లోరిన్ తదితర రసాయనాలను అవసరమైన మోతాదులో వినియోగించాలని, ఫిల్టర్లను నిర్ణీత వ్యవధిలో శుభ్రపరచాలని సూచించారు. ఫిల్టర్ బెడ్‌లో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా నిర్వహణ సమస్యలు ఉంటే వాటిని యుద్ధ ప్రాతిపదికన గుర్తించి తక్షణమే సరిచేయాలని ఇంజినీరింగ్, వాటర్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తాగునీటి నమూనాలను సేకరించి క్రమం తప్పకుండా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అవసరమైన చోట పైప్‌లైన్ లీకేజీలు, కలుషిత నీరు కలిసే అవకాశాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.వర్షాకాలంలో నీటి కలుషితానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల అధికారులు



మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మేయర్ సూచించారు. ఫిల్టర్ బెడ్ నుంచి ప్రజల ఇంటి వరకు నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడం కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రథమ బాధ్యత అని, ఇకపై తాగునీటి నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు తెలిపారు.తాగునీటి సరఫరాపై ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ప్రజలు వెంటనే నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకురావాలని మేయర్ కోరారు. ఈ తనిఖీలో మేయర్ వెంట కార్పొరేటర్లు మాసం గణేష్, ఏపీపీ చంద్ర, గాజా రమ శివరాం, భారీ అపర్ణ జితేందర్, ఎస్ఈ సంపత్ రావు, డీఈ దేవేందర్ రెడ్డి, ఏఈ రఘువర్ధన్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ‘శ్రీ సమీక్షా’ పాఠశాల ప్రారంభం

- ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 14:**



కరీంనగర్‌లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు మెరుగైన విద్య, శిక్షణ, పునరావాస సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ‘శ్రీ సమీక్షా మానసిక వికలాంగుల పాఠశాల’ను నగర మేయర్ గౌ. శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల తరగతి గదులు, థెరపీ విభాగాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేలా తీర్చిదిద్దడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ పాఠశాల ద్వారా ప్రత్యేక విద్యతో పాటు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, దైనందిన జీవన నైపుణ్యాల శిక్షణ వంటి సమగ్ర సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధి కోసం అందుబాటులో ఉన్న విద్యా, వైద్య, పునరావాస సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల నిర్వాహకులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రఘురామ్ ప్రత్యేక పిల్లల ఆరోగ్యం, వైద్యపరమైన అవసరాలు, నిరంతర చికిత్స, థెరపీ ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గౌ. శ్రీ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, తోట అనిల్, ఆకుల నందిని ఉదయ్, సాదవేని సుజాత శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, పాఠశాల ప్రతినిధి జ్యోతి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# బాలికల గురుకులాల్లో మహిళా ఫ్యాకల్టీనే నియమించాలి : జిలుకర రవికుమార్

**హైదరాబాద్ ఆగస్టు 14 (వెలుతురు):**

తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మహిళా ఫ్యాకల్టీనే నియమించాలని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనగామ జిల్లా కొడకండ్ల మండలంలో బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో యుక్త వయసులో ఉన్న విద్యార్థినులను పురుష ఫ్యాకల్టీ మానసికంగా , శారీరకంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వారిని తొలగించి వారి స్థానంలో మహిళా ఫ్యాకల్టీని నియమించాలని నాంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఉషా రాణిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. 2016లో జారీ చేసిన జీవో నెం. 1274 ప్రకారం బాలికల విద్యాసంస్థల్లో మహిళా సిబ్బంది ఉండాల్సి ఉన్నప్పటికీ, కొడకండ్ల బాలికల రెసిడెన్షియల్



విద్యాసంస్థలో 2022 నుంచి పురుష ఫ్యాకల్టీలను నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని బాలికల కళాశాలలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై విచారణ జరిపి భాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిలుకర రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఆరుట్లలో వీధుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న సర్పంచ్ శోభా



- గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం
- గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్

**మంచాల వెలుతురు ఆగస్టు 14:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని సర్పంచ్ మానిపాటి ఉపసర్పంచ్ నుకం రాజు ముది రాజ్ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులతో కలిసి గ్రామంలోనీ వీధుల్లో పర్యటిస్తూప్రజల సమస్యలు తెలుసుకుంటూ రోడ్డు ప్రక్కల ఉన్న చెత్తా చెదారాన్ని సిబ్బందితో క్లీన్ చేయించిన పా ల కమండలి సభ్యులు రోడ్డుపక్కన చెత్తాచెదారం లేకుండా చేయాలని ఉద్దేశంతో గడ్డిచావడాని కి స్వయంగా తానే పైపు పట్టుకుని మందుపిచికారి చేసిన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకు మార్ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు నాదృష్టికి తేవడంతో కోతులను గ్రామం నుండి తరలించడానికి చర్యలు మొదలు పెట్టామన్నారు త్వరలో గ్రామంలో కోతులు లేకుండా చేయడమే మాలక్ష్యం అని అన్నారు ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన సమస్యల పరిష్కారం కో సం కృషి చేస్తా అని అన్నారు ఆరుట్ల గ్రామం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప నిచేస్తాను అని అన్నారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లాలగారి మణెమ్మ ముిరిపద్మ ఐలయ్య ప్రజాగణం కదామెర భూపాల్ కొల్లోజ్ జంగాచారి పాల్గొన్నారు.



# సరస్వతి నగర్‌లో రూ.27.90 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 14:**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 2వ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్‌లో రూ.27.90 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించేందుకు నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# కట్టంగూరు మండలంలో ఘనంగా సురిగి వెంకటేష్ గౌడ్ - దివ్యల నిశ్చితార్థ వేడుకలు

- వేడుకలలో పాల్గొన్న మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్

**కట్టంగూరు వెలుతురు ఆగస్టు 14:**

కట్టంగూరు మండల కేంద్రంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో కృష్ణాపురం గ్రామ వాస్తవ్యులు సురిగి బిక్షం గౌడ్ (పెద్దమ్మ) పెద్ద కుమారుడైన సురిగి వెంకటేష్ గౌడ్ దివ్య ల నిశ్చితార్థ వేడుక అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మునుగోడు మండల కాంగ్రెస్



పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సురిగి గౌడ్, సురిగి లింగయ్య, సురిగి వెంకటేష్, సురిగి స్వామి, సురిగి వెంకటరమణ, సురిగి రాకేష్ గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎలిమినేడు గ్రామంలో కురుమ యాదవ సంఘం వారి మల్లన్న స్వామి దేవాలయంలో

- మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన దేవాలయ కమిటీ సభ్యులు, కురుమ యాదవ సంఘం పెద్దలు

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 14:**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామంలో ఉన్న మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆలయకమిటీ సభ్యులు కురుమ యాదవ సం ఘం పెద్దలు అంతా మీచలవే అని వేడుకున్నారు అనంతరం కురుమ యాదవ సంఘం సభ్యు లు మాట్లాడుతూ ఈసంవత్సరం వర్షాలు లేక రైతులు బాగా ఇబ్బంది పడుతున్నారని తొంద రగా వర్షాలు పడేలా అనుగ్రహించాలని మల్లన్నస్వామిని వేడుకున్నారు పాడి పశువులను పం టలను రక్షించి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని ఆస్వామిని వేడుకున్నా రు ఎన్నో ఏండ్లుగా ఎలిమినేడు గ్రామంలోని ప్రతి ఒక కుటుంబాని ఆమల్లన్నస్వామి ఎల్లవేళలా




ఆశీర్వదించి కాపాడుతున్నాడని అన్నారు ఆ నమ్మకంతోనే వర్షాలు బాగా కురవాలని మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశాం అనిఅన్నారు ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు యూత్ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ

- రామన్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఐమాక్స్ థియేటర్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తరలివచ్చారు. కార్యక్రమానికి వెళ్లే ముందు ఎమ్మెల్యే క్వార్టర్స్ చౌరస్తాలోని సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే విగ్రహాలకు ఘనంగా పూలదండలు వేసి నివాళులర్పించి అక్కడి నుండి బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కాంగ్రెస్ నాయకులు: జి. రామన్ గౌ డ్, పూర్ణచందర్ మహేష్ , జాకీ,జస్వాల్ జోసఫ్



,బాలకిషన్, కొండయ్య రమేష్, నదీమ్,మోసిన్ ప్రసాద్, శేఖర్, జునేద్ సమీర్ పాల్గొన్నారు.

# యాకుత్‌పురా పట్టణ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

హైదరాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్ గారు శుక్రవారం రోజున యాకుత్‌పురా 1 and 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా DM&HO గారు హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, జూలై నెల డెంగ్యూ మాసమైనందు వలన మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య



సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారి మరియు సిబ్బంది హాజరైనారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్‌కు కేజీకేఎస్ మండల కమిటీ ఘన సన్మానం

కేసముద్రంవెలుతురు ఆగస్టు 14:

కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులైన సందర్భంగా కేజీకేఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సమ్మయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.గత కొంతకాలంగా ప్రజాసేవలో ముందుంటూ పేదలు, నిరుపేదలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్నన లు పొందుతున్నారని పేర్కొన్నారు. అలాంటి సేవాభావం కలిగిన సమ్మయ్య గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం హర్షణీయమన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో




సమ్మయ్య గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు విస్తృతంగా సేవలందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండల అధ్యక్షులు బబ్బూరి ఉప్పలయ్య, మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కేజీకేఎస్ సొసైటీ అధ్యక్షులు మేడి ఉపేందర్, ఇనుగుర్తి సొసైటీ అధ్యక్షులు మల్లయ్య, దానసరి సొసైటీ అధ్యక్షులు చింతనూరి వెంకన్న, ఉప్పరపల్లి సొసైటీ అధ్యక్షులు శంకరయ్య, కాట్రపల్లి సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, రంగాపురం సొసైటీ అధ్యక్షులు వీరభద్ర గౌడ్, ఉప్పరపల్లి సొసైటీ సెకండ్ అధ్యక్షులు తాండ వెంకన్న, జోగు రాములు పాల్గొన్నారు.

# వరి సాగుపై పూర్తిగా ఆధారపడొద్దు

- **ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి**
- **వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి రైతులు పంటల ఎంపిక చేసుకోవాలి**
- **సెప్టెంబర్‌లోనూ సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం**
- **రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల వైపు**
- **ప్రోత్సహించాలి – అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 14:**
వాతావరణ పరిస్థితులు, రానున్న రోజుల్లో వర్షపాతం అంచనాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకుని రైతులు ప్రస్తుత సాగు సీజన్‌లో ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉండే వరి పంటపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా వర్షపాతం ఆధారంగా సాగు చేసే ప్రాంతాల్లో భవిష్యత్‌లో నీటి లభ్యత ఎలా ఉంటుందనే అంశాన్ని ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, కాలువలు, బోర్లు తదితర నీటి వనరుల లభ్యతను పరిశీలించిన అనంతరం మాత్రమే అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను స్థానిక నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను కూడా వ్యవసాయ శాఖ సాంకేతిక సూచనల మేరకు సాగు చేయాలని తెలిపారు. ఒకే పంటపై పూర్తిగా ఆధారపడటం వల్ల వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు వచ్చినప్పుడు రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా వాతావరణ ప్రతికూలతల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

**రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి**

ప్రతి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం అంచనాలు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించడంతో పాటు, ఆయా ప్రాంతాలకు అనువైన పంటలను సూచించాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రైతుల సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు. విత్తనాల ఎంపిక, విత్తే సమయం, సాగు విధానం, నీటి వినియోగం, ఎరువుల వినియోగం తదితర అంశాలపై శాస్త్రీయ సూచనలు అందించాలని ఆదేశించారు.

**సెప్టెంబర్‌లోనూ అప్రమత్తంగా ఉండాలి**

సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఇప్పటి నుంచే పంటల ఎంపికపై తగిన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. భవిష్యత్ నీటి లభ్యత ను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు మధ్యలో నీటి కొరత ఏర్పడే పరిస్థితిని నివారించవచ్చని తెలిపారు.



వర్షపాతం సాధా రణ స్థాయిలో లేకపోతే పంటలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ హెచ్చరికలను నిరంతరం గమనించాలని కలెక్టర్ కోరారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ జారీ సూచనలను పాటిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.

**ముందస్తు ప్రణాళికతో పంట నష్టాలను తగ్గించుకోవచ్చు**

అనిశ్చిత వర్షపాతం పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంపిక చేసుకోవడం, పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి చర్యలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రైతులు ఎటువంటి నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు, రైతుల ఆదాయాన్ని స్థిరంగా కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు, సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14: కాంగ్రెస్ నాయకులు చార్మినార్ (1999) కంటేస్టేడ్ నాయకులు మనోజ్ పెరుషాద్ సేతి జి మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మనోజ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.**

# యూనిఫాం పోస్టులకు వయోపరిమితి సడలింపు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

తెలంగాణలో యూనిఫాం ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న నిరుద్యోగులకు గుడ్ న్యూస్. పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్, రవాణా, అటవీ శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ గరిష్ఠ వయోపరిమితిని ప్రభుత్వం మరో రెండేళ్లు పెంచింది. నిరుద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో జీవో 87 ద్వారా ఈ ఉద్యోగాలకు ఐదేళ్ల వయోసడలింపు అమల్లో ఉంది.



తాజాగా మరో రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వం జీవో 122 జారీ చేసింది.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా లింగాల ముత్తయ్య ఎన్నిక

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 14:**



నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో జి.ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ ఎరసాని గోపాల్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భవిష్యత్తులో అసమానతలు, వివక్షత లేని సమాజం కోసం జరిగే పోరాటంలో యావత్ మాదిగ జాతిని ఏకం చేయడంలో నూతన కమిటీల బాధ్యత కీలకమని అన్నారు. మందకృష్ణ మాదిగ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీలను రద్దు చేసిన నేపథ్యంలో అందులో భాగంగానే నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

**నూతన మండల కమిటీ**

- **మండల అధ్యక్షులు: లింగాల ముత్తయ్య మాదిగ**
- **అధికార ప్రతినిధి: ముప్పిడి అంజయ్య మాదిగ**
- **ప్రధాన కార్యదర్శి: చిరుమర్తి ఏడుకొండలు మాదిగ**
- **ఉపాధ్యక్షులు: చెరుకుపల్లి వేణు మాదిగ,ఆదిమల్ల నగేష్ మాదిగ**
- **కార్యదర్శులు: కొమ్ము నరసింహ మాదిగ,బుర్రి ప్రవీణ్ మాదిగ, మేడి అశోక్ మాదిగ**
- **సహ కార్యదర్శులు: వంగాల శేఖర్ మాదిగ, మేడి స్వామి మాదిగ**
- **ప్రచార కార్యదర్శులు: కొమ్ము శ్రీరామ్ మాదిగ,బోడ సునీల్ మాదిగ**
- **నార్కెట్‌పల్లి మురళి మాదిగ,భాషపాక మల్లేష్ మాదిగ**

ఈ కార్యక్రమంలో చిరుమర్తి యాదయ్య, ఆదిమల్ల నరసింహ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కొమ్ము శీను మాదిగ, టౌన్ అధ్యక్షులు మంద సుధాకర్ మాదిగ, మంద మారయ్య మాదిగ, లింగాల గోపాల్ మాదిగ, బుర్రి ఎల్లేష్ మాదిగ, వంగాల రామదాసు మాదిగతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సామాజిక ఉద్యమ నమస్కారాలతో... ఎరసాని గోపాల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ నార్కెట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా

## నేడే వైన్ షాపులు బంద్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న దేశవ్యాప్తంగా 'డ్రై డే' అమల్లో ఉండనుంది. ఇందులో భాగంగా వైన్ షాపులతో పాటు పబ్బు, బార్లు, రెస్టారెంట్లు, స్టార్ హోటళ్లు, క్లబ్లలో మద్యం విక్రయాలపై పూర్తి నిషేధం విధించారు. అలాగే, కొన్ని ప్రాంతాల్లో మాంసం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా దొంగచాటుగా మద్యం విక్రయిస్తే వారి లైసెన్సులను రద్దు చేయడంతో పాటు భారీ జరిమానాలు, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.




# సౌదీ కోర్టు ఖర్చుల కోసం రూ.40 వేల ఆర్థిక సాయం




- పరిహారం కేసు కోసం ఎన్నారై వ్యాపారవేత్త శంకర్ మద్దతు
- సీఎం ప్రవాసి ప్రజావాణిలో చెక్కు అందజేసిన స్టేట్ నోడల్ అధికారి విద్యాసాగర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి పరిహారం అందేలా కోర్టులో కేసు దాఖలు చేసేందుకు అవసరమైన ధ్రువపత్రాల అటెస్టేషన్, కోర్టు ఖర్చుల కోసం ప్రవాస భారతీయ వ్యాపారవేత్త ఆకునూరి శంకర్ రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు. జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం, అనంతారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుర్రం మహేష్ ఉపాధి కోసం మూడేళ్ల క్రితం సౌదీ అరేబియాకు వెళ్లాడు. సౌదీకి చేరుకున్న 45 రోజులకే, 2023 జూలై 6న అల్ హసా, హోఫూఫ్ ప్రాంతంలో సైకిల్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో మృతి చెందాడు. మహేష్ మృతి అనంతరం ఆయన కుటుంబానికి రావాల్సిన పరిహారం కోసం న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు అవసరమైన సహాయం కోరుతూ ఆయన భార్య పూజారాణి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణికి వచ్చారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న ప్రవాస భారతీయ వ్యాపారవేత్త ఆకునూరి శంకర్ స్పందించి, పరిహారం కేసు దాఖలు చేయడానికి అవసరమైన ఖర్చుల కోసం రూ.40 వేల చెక్కును పూజారాణికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, సచివాలయం ఎన్ ఆర్ ఐ విభాగం అధికారి చిట్టీ బాబు, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ కర్రి పద్మారాణి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం ప్రజావాణిలో 135 దరఖాస్తులు

కాగా మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన 247వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 135 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ శాఖకు 30, బీసీ సంక్షేమ శాఖకు 22, సాధారణ పరిపాలన శాఖకు 15, ప్రవాసి ప్రజావాణికి 03, ఇతర శాఖలకు 65 దరఖాస్తులు అందాయి. ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏ సీ పీ ఉమేందర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్ ఆర్ ఐ సలహా మండలి చైర్మన్ బీ ఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు, సమన్వయకర్త బొజ్జ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల హక్కుల చట్టం పై పార్లమెంట్ లో ప్రస్తావించాలని వినతి

- విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 14:**

హైదరాబాదులోని లకిడికపూల్ డి జి పి కార్యాలయం లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ను కలిసి 2016 చట్టం పుస్తకమును అందించి చట్టం అమలు అవ్వడం లేదని ఎంపీ దృష్టికి డాక్టర్ అశోక్ తీసుక వెళ్లడం జరిగింది. అందుకు ఎంపీ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాలలో దివ్యాంగుల చట్టం పై మాట్లాడి దివ్యాంగులలో వెలుగులు నింపుతానని దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ కు హామీ ఇవ్వడం జరిగింది. ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్ 2016 దివ్యాంగుల చట్టంలోని అంశాలు దివ్యాంగుల చట్టాన్ని షార్ట్ లో డ్రాపింగ్ చేసి ముఖ్యమైన అంశాలు పార్లమెంట్ లో ప్రస్తావించే విధంగా తమరికి కాఫీ అందజేస్తామని డాక్టర్ అశోక్ ఎంపీకి చెప్పగా ఎంపీ మళ్లీ మీతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పి సంబంధిత శాఖ మంత్రి తో కూడా మాట్లాడి దివ్యాంగులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కుర్షిత్ మియా. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు దూరపల్లి దానమ్మ . సహాయ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి. రాష్ట్ర సభ్యులు గుండె శివత పాల్గొన్నారు.



# మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణ శుభ పరిణామమే

- కానీ పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి
- విగ్రహాల ఆవిష్కరణతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కూడా చూడాలి.
- బీసీ జెఎసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెక్లెస్ రోడ్ లో సంఘసంస్కర్త మహాత్ముల విగ్రహాలు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఆవిష్కరించడం శుభ పరిణా మమే కానీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబం ధించిన ఫీజు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. మహాత్ములు కలలు కన్నా ఆశయాలు నెరవేరాలంటే వారికి మంచి విద్య, ఉద్యోగాలు ఉండాలని అన్నారు. మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణతో పాటు వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.

# రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా మాట్లాడటం సబబు కాదు



- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను సీరియస్ గా పరిగణిస్తాం
- రాజగోపాల్ వ్యాఖ్యలపై హైకమాండ్ దృష్టి
- ఎవరైనా సరే పార్టీ లైన్ దాటి మాట్లాడితే సహించేది లేదు
- రాజగోపాల్ రెడ్డి ఆవేదన అర్థం చేసుకున్నాం
- రాజగోపాల్ మంచి మిత్రుడు
- క్రమశిక్షణ విషయంలో కటినంగా ఉంటాం
- పార్టీ ఫస్ట్ ప్రయారిటీ
- రాష్ట్రం అప్పుల పాపం కేసీఆర్ది
- 2018 నుంచి అనేక బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి
- కాంగ్రెస్ వచ్చాకే సీఎం రిలీఫ్ ఫండ్ రిలీజ్ అయ్యాయి
- తమిళనాడు, తెలంగాణ రాజకీయాలు వేరు
- సన్న బియ్యం కార్యక్రమం తెలంగాణ లో తప్ప దేశంలో ఎక్కడ లేదు
- తప్పుడు కథనాలను నమ్మవద్దు
- పార్టీ, ప్రభుత్వం సమన్వయం తో ముందుకు వెళతాం
- ప్రభుత్వ ప్రధాన నిర్ణయాల్లో పార్టీ పాత్ర కూడా ఉంటుంది
- భట్టి పై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయిస్తుంది
- సమర్థుల అయిన వారికే పదవులు
- వచ్చే చైర్మెన్ పదవుల్లో పాతవారికి 60 ,కొత్త వారికి 40 శాతం పదవులు
- కేసీఆర్ పాపం పోచారం అర్థం చేసుకోవాలి
- అందరినీ సంతృప్తి పరచాలంటే రాష్ట్ర అప్పు అడ్డు వస్తుంది
- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**


# భారత దేశ ప్రజలకు 80వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- నేషనల్ బీసీదళ్ తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు...
- డి.వి.వి.సత్యనారాయణ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 14:**

80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భారతదేశ ప్రజలకు నిజంగా ఈ రోజున మనమందరం స్వేచ్ఛ వాయువుని పిలుచుకుని మన దేశాన్ని మనం పరిపాలించుకోవడానికి ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు, వాళ్ల ఉద్యమాలు, వాళ్ల బలిదానాలు, ఎన్నెన్నో న్యాయ పోరాటాల ఫలితమే ఈ స్వతంత్ర భారతదేశ మన ముందు ఆవిష్కరించింది.. కానీ నేటికీ విద్య, వైద్యం, ఉద్యోగం, సరైన ఆహారము, అందని నిరుపేదలు కోట్లాదిమంది ఇంకా ఎదురు చూస్తున్నారంటే మనం ఎక్కడ ఉన్నాం.. పరాయి పాలనలో నుంచి మన పాలనకు వచ్చినా కూడా మనదేశంలో అవినీతి, అరాచకం, కుల వివక్ష, తో మనదేశం ఎటు పోతుంది!!!ఇంకా కూడా మన ముందు ప్రతి నిత్యం బీదప్రజల మీద దాడులు జరుగుతున్నాయి అంటే.. కారణం ఎవరు..??? మన చట్టాలలో లోపమా..??? అమలు చేసే అధికారుల్లో లోపమా..??? లేదా మనల్ని పరిపాలిస్తున్న మన నాయకుల లోపమా..??? కారణం మనమందరం ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది...?? ఎందుకు తెచ్చుకున్నాం మన దేశానికి స్వతంత్రం పరాయి పాలన చేతుల్లోంచి... మన దేశాన్ని మనం పరిపాలించుకోవాలని చేసిన ఉద్యమాల స్ఫూర్తి ఎక్కడుంది..??? మహాత్ముల ప్రాణాల బలిదానం యొక్క స్ఫూర్తి ఎక్కడ ఉంది...??? ఎందుకు మన ఈ దేశంలో రాజకీయ వ్యవస్థలో, కులాల మధ్య,ప్రాంతాల మధ్య, ఓట్లు రాజకీయంతో దేశాన్ని పరిపాలిస్తున్నారే తప్ప... బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు మైనారిటీలకు ఆయా సామాజిక వర్గాల రిజర్వేషన్లు ప్రకారం రాజ్యాంగాన్ని అనుసరించి ఇంకా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కుల వివక్ష,లింగ వివక్ష,అనేక రకాల వివక్షలతో బడుగు బలహీన వర్గాలు చెందిన ప్రజలు ఏమీ చేయలేని నిత్యాహిస్థితిలో ఈ దేశంలో బతుకుతున్నారంటే మనమందరం తలదించుకునే స్థితిలో ఉన్నామంటే దానికి కారణం మన రాజ్యాంగాన్ని సరైన దిశలో సరైన పద్ధతిలో పరిపాలన చేయుట లేదనేది జగమెరిగిన సత్యం...!!! అందుకే యువత రాజకీయాల్లోకి రావాలి మానవతా విలువలతో కూడిన స్వతంత్ర భారతదేశాన్ని మరో కోణంలో నిర్మించాలి అప్పుడే మన భారతదేశానికి, ఈ దేశంలో ఉన్న రాష్ట్రాలకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చి ఏ పేదవాడు కూడా ఆకలితో, వైద్యంఅందక ఉపాధి లేక చనిపోకూడదు అనే ప్రధాన ఎజెండాతో భారతదేశంలో ఉన్న ప్రతి నాయకుడు, అధికారి దేశ పౌరులు ,సామాన్య పౌరులు మన ఆలోచనలు మార్చుకుని, మన దేశములో అందరికీ న్యాయం జరిగే విధంగా, మన దేశాన్ని మనం రక్షించుకుని ప్రపంచ పటములో భారతదేశాన్ని అత్యున్నత శిఖరాలలో నిలిపే విధంగా మనమందరం ప్రతిజ్ఞ చేయవలసిన సమయం ఆసన్నమైంది....??? ఈ 80వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా... దేశ ప్రజలందరూ కూడా మన పుట్టిన మన దేశానికి మనం ఏమి ఇవ్వాలి మన దేశం మనకేమిచ్చిందనేది కాకుండా ఈ నేలపై ఈ భారత భూభాగముపై పుట్టిన మనమందరం ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరుడు ఈ దేశాన్ని అభివృద్ధి పదములో నడపడానికి తన వంతుగా కృషి చేయాలని మనవి చేస్తున్నాను...



# మైసూర్ వెళ్తే.. వీటిని మస్ట్‌గా టేస్ట్ చేయండి

సాంస్కృతిక నగరం మైసూర్‌లో మైసూర్ పాక్ చాలా ఫేమస్. మెత్తగా, నోటిలో వేసుకోగానే కరిగిపోయే ఈ సంప్రదాయ స్వీట్ ఒరిజినల్ రెసిపిని రుచి చూడాలంటే మైసూరుకు వెళ్లక తప్పదు. మీరు ఎప్పుడైనా మైసూర్ వెళితే అక్కడ ఈ డెజర్ట్‌తోపాటు ఈ కింది ఫేమస్ వంటకాలను కూడా ట్రై చేయండి.



## మైసూర్ మసాలా దోస :

ఇది చాలా మంది తినే మసాలా దోస మాత్రం కాదు. మైసూర్‌లో దొరికే ఈ మసాలా దోసె కొంచెం భిన్నంగా ఉంటుంది. ఈ క్రిస్పీ దోసె అరటి ఆకులో వడ్డిస్తారు. ఈ దోసెను తినడానికి నట్ చట్నీ ఇస్తారు. ఒక్కసారి రుచి చూస్తే మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.





## బిస్బిలేబాత్ :

బిస్బెలేబాత్ కర్ణాటకలో ప్రసిద్ధి చెందిన చిరుతిండి. అయితే మైసూర్‌లో ఈ స్పెషల్ స్నాక్‌ను డిఫరెంట్‌గా తయారుచేస్తా. ఇందులో వివిధ రకాల పప్పులు, కూరగాయలు వినియోగిస్తారు. దీని రుచి బలేగా ఉంటుందిలే.

## జాస్మిన్ ఇడ్లీ :

ఈ ఇడ్లీ దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన బ్రేక్‌ఫాస్ట్‌లలో ఒకటి. ఈ ఇడ్లీలు రుచి భిన్నంగా ఉంటుంది. మైసూర్‌లో జాస్మిన్ ఇడ్లీని పలురకాల చట్నీలు, సాంబార్‌లతో వడ్డిస్తారు. రుచి అద్భుతంగా ఉంటుంది.






## ఖరా బాత్ :

దీనిని రవా బాత్ అని కూడా పిలుస్తారు. ఇది మైసూర్‌లో ప్రసిద్ధ అల్పాహారం. మైసూర్‌లోని ఈ ప్రసిద్ధ వంటకం సుజీ రవ్వ, ఉల్లిపాయలు, టొమాటో, మిశ్రమ కూరగాయలు, జీడిపప్పులను ఉపయోగించి తయారు చేస్తారు. ఉప్పిట్టు లేదా ఉప్మా అని పిలువబడే ఖరా బాత్ ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారు.

# కడుపు నిండా తింటూనే.. వెయిట్ లాస్ అవ్వండి..

ఈ మధ్య కాలంలో ఎక్కువ మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు, ఊబకాయం. ప్రస్తుత కాలంలో మారిన ఆహారపు అలవాట్ల కారణంగానే బరువు అనేది ఎక్కువగా పెరుగుతున్నారు. అధిక బరువు కారణంగా ఇతర అనారోగ్య సమస్యలు కూడా త్వరగా ఎటాక్ చేసే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. గుండె జబ్బులు, డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఇన్ఫెక్షన్ల బారిన పడటం వంటి వాటితో బాధ పడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే బరువు తగ్గడం కోసం ఏవోవే ప్రయత్నిస్తూ ఉంటారు. వ్యాయామం చేయడానికి సమయం లేనివారు తిండిపై ఫోకస్ పెడతారు. తినడం తగ్గించేస్తారు. దీంతో త్వరగా నీరసించి పోతారు. కానీ కడుపు నిండా తింటూనే.. ఈజీగా కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని డైటీషియన్లు, ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. మీ డైట్‌లో కొన్ని ఆహారాలు యాడ్ చేసుకుంటే చాలు. ధాన్యాలు, కూరాయలు, పండ్లు, గింజలు తీసుకోవడం వల్ల ఎనర్జిటిక్‌గా.. ఆరోగ్యంగా.. ఫిట్‌గా.. ఉండొచ్చు. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం.

## సొరకాయ



సొరకాయ బరువు తగ్గడంలో చాలా బాగా ఉపయోగపడుతుంది. సొరకాయలలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా అధికంగా ఉండడం వల్ల ఇది మన శరీరంలో కార్బోహైడ్రేట్స్ ను ఎక్కువగా తీసుకోకుండా ఆపుతుంది. సొరకాయలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది, ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండటం వలన దీంతో బరువు పెరిగే అవకాశం ఉండదు.

## క్యారెట్




తక్కువ క్యాలరీలు ఉండి మన బరువును కంట్రోల్ చేసే వాటిలో క్యారెట్ ఒకటి . క్యారెట్ ని కూడా కడుపునిండా తిన్నట్లయితే ఇది మన హార్మోన్లను సమతుల్యం చేసి బరువు తగ్గిస్తుంది. రోజువారి ఆహారంలో క్యారెట్లను తినేవారు ఈజీగా బరువు తగ్గుతారు. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది మీ బరువును కంట్రోల్ చేయడానికి దోహదం చేస్తుంది.

## కీర దోసకాయ

కీర దోసకాయ కూడా బరువును తగ్గించడానికి దోహదం చేసే కూరగాయ. వీటిని కూడా మనం రోజు పొట్ట నిండా పుష్కలంగా తిన్నట్లయితే ఇది మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి కావలసిన ఫైబర్ ఎక్కువగా అందించి బరువు తగ్గేలా చేస్తుంది. కనుక కీర దోసకాయను కూడా ఆహారంలో భాగంగా చేసుకోవడం మంచిది. ఈ కూరగాయలను కడుపునిండా పుష్కలంగా తిని ఏమాత్రం కడుపు మాడ్చుకోకుండా ఆరోగ్యంగా బరువు తగ్గండి.





# ఈ పుస్తకాలు చదివితే.. మీ జీవితం మలుపు తిరగడం ఖాయం

జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం ప్రధానం. ఇది ప్రతి ఒక్కరూ అంగీకరించే సత్యం. అందుకే పిల్లలకు చిన్ననాటి నుంచి గ్రంథాలయాలు అలవాటు చేయాలని, గ్రంథ పఠనం అలవర్చాలని పెద్దలు చెబుతూ ఉంటారు. అంతే కాకుండా ఏదైనా మంచి పుస్తకాన్ని చదువుతూ ఉంటే.. దాని ద్వారా జ్ఞానంతో పాటు మనకు ఆహ్లాదాన్ని పంచుతాయి. కొన్ని చరిత్రను తెలియజేస్తాయి. అయితే ఈ రోజు మీకు సైన్స్, ఫిలాసఫీ, పర్సనాలిటీ ఇంప్రూవ్‌మెంట్ కు ఉపకరించే పుస్తకాలను పరిచయం చేయబోతున్నాం. వీటిని చదువుతూ జీవితంలో ఇంప్లిమెంట్ చేయడం ద్వారా మన ప్రవర్తన, జీవిత స్వరూపం కూడా మారిపోయే అవకాశం ఉంది. అలాంటి బుక్స్ గురించి తెలుసుకుందాం రండి.

## సేపియన్స్ :

యువల్ నోవా హరారీ రచించిన 'సేపియన్స్' మానవ పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. అందుకోసం రచయిత.. చరిత్ర, తత్వశాస్త్రం, విజ్ఞాన శాస్త్రాన్ని మిళితం చేశారు. అభిజ్ఞా, వ్యవసాయ, శాస్త్రీయ విప్లవాలు మనల్ని ఎలా రూపుదిద్దాయో తెలియజేశారు. ప్రారంభ మానవుల నుంచి ఆధునిక సమాజం వరకు పాఠకులకు మార్గనిర్దేశం చేశారు. శాస్త్రీయ అంతర్దృష్టులు, తాత్విక ప్రతిబింబాల ద్వారా మానవత్వంపై మన అవగాహనను సవాలు చేశారు. మన వర్తమానం, భవిష్యత్తుపై మన గతం ప్రభావాన్ని తెలియజేశారు. ఇది మానవ స్థితిగతులపై ఆసక్తి ఉన్న పాఠకులకు బావుంటుంది.

## ఇకిగై :

తత్వశాస్త్రం, విజ్ఞాన శాస్త్రం, ఆచరణాత్మక సలహాల ద్వారా జీవితంలో లక్ష్యాన్ని కనుగొనే జపనీస్ భావనను 'ఇకిగై' అన్వేషిస్తుంది. హెక్టర్ గార్సియా, ఫ్రాన్సెస్ మిరల్లెస్ అనే వారు దీర్ఘాయువు, సంతోష జీవితానికి దోహద పడే అంశాలు, సమాజం, ఆహారం, బుద్ధిపూర్వక జీవనం వంటి వాటిని పరిశోధించారు. ఈ పుస్తకం వ్యక్తిగత అభివృద్ధికి చిట్కాలను అందిస్తుంది.

## ది పవర్ ఆఫ్ నౌ :

ఎకార్ట్ టోల్లే రచించిన 'ది పవర్ ఆఫ్ నౌ' తత్వశాస్త్రం, ఆధ్యాత్మికత, మనస్తత్వ శాస్త్రాలను మిళితం చేస్తుంది. ఇది వర్తమానంలో జీవించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మన మనస్సు గతం, భవిష్యత్తు గురించి చింతలలో మనల్ని ఎలా బంధించి, బాధలను సృష్టిస్తుందో విశ్లేషిస్తుంది. ఆచరణాత్మక సలహాతో తాత్విక జ్ఞానాన్ని మిళితం చేస్తూ, పాఠకులకు బుద్ధిపూర్వకతను స్వీకరించడానికి,ప్రతికూల ఆలోచనా విధానాల నుంచి విముక్తి పొందాలని బోధిస్తుంది. ప్రస్తుత క్షణం.. దాని శక్తి ద్వారా ఆత్మ శాంతి, ఆనందాన్ని కనుగొనడానికి ఈ పుస్తకం ఒక మార్గదర్శి.

## థింకింగ్, ఫాస్ట్ అండ్ స్లో :

డేనియల్ కాహ్నెమాన్ రచించిన ఈ పుస్తకం మనిషి మనస్సు వేగంగా, నెమ్మదిగా ఎలా ఆలోచిస్తుందో అన్వేషిస్తూ, నిర్ణయం తీసుకునే శాస్త్రాన్ని పరిశోధిస్తుంది. మానసిక ప్రక్రియలను అర్థం చేసుకోవడం ద్వారా, పాఠకులు తమ నిర్ణయాత్మక నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని.. వారి వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను మెరుగుపరుచుకోవచ్చని ఈ పుస్తకం తెలియజేస్తుంది.

## మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్ :

విక్టర్ ఫ్రాంకిల్ రచించిన 'మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' అనే పుస్తకం వ్యక్తిగత జీవితం, తత్వశాస్త్రం, మనస్తత్వ శాస్త్రాన్ని మిళితం చేస్తుంది. రచయిత హోలోకాస్ట్ సర్వైవర్‌గా తన అనుభవాలు, మానసిక సిద్ధాంతాల ద్వారా కొత్త అర్థాన్ని వెతుకుతుంటారు. ఇది ప్రతికూల సమయాల్లో కూడా మనల్ని ఎలా నిలబెట్టగలదో వెల్లడిస్తుంది. జీవితాన్ని సరైన దిశలో నడుపుకోవాలనుకునే వారికి ఈ పుస్తకం మంచి మార్గదర్శి.



# నా అనుభవమే వారికో హెచ్చరిక!



తెరపై ఆడిపాడుతూ.. ప్రేక్షకులకు వినోదాన్ని పంచే తారల జీవితాల వెనుక కూడా ఎన్నో సమస్యలు ఉంటాయి. ఈ క్రమంలోనే తనదైన నటనతో కుర్రకారుని ఉర్రూతలూగించే నాయిక అనుపమ పరమేశ్వరన్ గత రెండేళ్లుగా నరకం అనుభవించానని, ప్రతి రాత్రి ఏడ్చేదాన్నని అంటోంది. ఈమధ్యే ఆమె 'మనశ్శాంతి దక్కాలంటే కొన్ని డెడ్ఎండ్స్ దాటి ముందుకు వెళ్లాలి' అంటూ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపమ.. ఆ పోస్ట్ వెనుక అసలు నిజాన్ని పంచుకుంది. ''ఆ పోస్ట్ ఏదో రాత్రికి రాత్రి పెట్టింది కాదు. దాని వెనుక రెండేళ్ల బాధ ఉంది. నేను పూర్తిగా కోలుకొని ధైర్యంగా నిలబడే స్థాయికి వచ్చిన తర్వాతే ఆ విషయాన్ని ప్రపంచంతో పంచుకున్నాను. తన గురించి, తన జీవితం గురించి ఓ గొప్ప విషయాన్ని గుర్తించి.. కోలుకోవడానికి, ఒక ముఖ్యమైన విషయాన్ని వ్యక్త పరచడానికి సమయం తీసుకున్న ఒక అమ్మాయి ప్రయాణం ఇది. నేను రెండేళ్ల పాటు నార్సిసిస్టిక్ అబ్యూజ్ (మానసిక వేధింపుల)ను ఎదుర్కొన్నాను. ఇన్‌స్టాలో నటి మడోన్నా దీని గురించి మాట్లాడిన ఓ వీడియో చూసినప్పుడు నా శరీరం భయంతో వణికిపోయింది. ఒక రిలేషన్‌షిప్‌లోకి వెళ్లాక అందంగా వికసించాల్సిన నేను.. రోజురోజుకూ బరువు తగ్గి కుంగిపోయాను. ప్రతి రాత్రి ఏడ్చేదాన్ని. నా పరిస్థితిని చూసి కొందరు నెగిటివ్ కామెంట్స్ చేశారు. మరికొందరు అర్థం చేసుకున్నారు. కానీ అసలు ఈ వేధింపులను గుర్తించలేని మూడో కేటగిరీ వ్యక్తుల కోసమే నేను నోరు విప్పుతున్నాను. చాలా కాలం తర్వాత ఈ మానసిక గాయం నుంచి కోలుకున్నా. ఇటువంటి విషపూరితమైన బంధాలలో చిక్కుకున్న వారికి నా అనుభవం ఒక హెచ్చరికగా నిలవాలనే ఉద్దేశ్యంతోనే ఈ విషయాల గురించి బహిరంగంగా మాట్లాడుతున్నా'' అని చెప్పుకొచ్చింది అనుపమ.

# మెగా వారసత్వం.. వాయువ్ తేజ్ ఫొటో పంచుకున్న నాగబాబు



తన మనవడు.. వరుణ్ తేజ్ కుమారుడు 'వాయువ్ తేజ్ కొణిదెల' ఫొటోను నాగబాబు షేర్ చేశారు. మెగా బ్రదర్స్ (నాగబాబు, చిరంజీవి, పవన్ కల్యాణ్) ఫొటోను వాయువ్ చూస్తోన్న పిక్ పంచుకున్న నాగబాబు దానికి ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. 'మా బుజ్జిబాబు చరిత్రను తదేకంగా చూస్తున్నాడు.. ఆ కళ్లలో చెప్పని కథలు ప్రతిబింబిస్తున్నాయి. తన అద్భుతమైన పరిశీలనతో మెగా వారసత్వం నిరంతరం కొన సాగుతూనే ఉంటుంది' అని రాశారు. మొదటి సారి వాయువ్ తేజ్ ఫొటో బయటకు వచ్చే సరికి అభిమానులు దీన్ని షేర్ చేస్తున్నారు.

లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2025 సెప్టెంబర్ 10న వీరు వాయువ్‌కు జన్మనిచ్చారు. ఇటీవల కొరియన్ కనకరాజు సినిమా సక్సెస్ మీట్‌లో పాల్గొన్న చిరంజీవి.. వాయువ్ గురించి ప్రస్తావించారు. వరుణ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ''ఈ సక్సెస్ వరుణ్ ఖాతాలో వేయొద్దు. మా బుడ్డోడు వాయువ్ తేజ్ ఖాతాలో వేయాలి. తను మా లక్కీ చార్మ్'' అంటూ నవ్వులు పూయించారు.

# శర్వానంద్ - శ్రీను వైట్ల సినిమా షురూ..




హీరో శర్వానంద్, ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రానుంది. ఈ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ క్లాప్ కొట్టగా.. ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు కెమెరా స్విచ్ చేశారు. ఇక ఈ చిత్రానికి 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న దీన్ని విడుదల చేయనున్నట్లు టీమ్ పేర్కొంది.

ప్రస్తుతం శర్వానంద్ 'భోగి'తో పలక రించేందుకు సిద్ధమయ్యారు. సంపత్ నంది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఆగస్టు 28న విడుదల కానుంది. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ కథని పాన్ ఇండియా స్థాయిలో తెర పైకి తీసుకొస్తున్నారు. శర్వాకు జోడీగా అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి నటిస్తున్నారు. 'కందుల సులోచన రాణి'గా అనుపమ కనిపించనుండగా.. మందారం అనే బోల్డ్ పాత్రలో డింపుల్ నటిస్తున్నారు.

# 'లక్ష్యం ద ఓవల్ డ్రీమ్.. దృష్టి గాలే పైనే!'

## శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు




శ్రీలంకతో జరగబోయే ప్రతిష్టాత్మక టెస్టు సిరీస్‌కు ముందు భారత యువ స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ జట్టు సుదీర్ఘ లక్ష్యాలను స్పష్టం చేశారు. గాల్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్ మ్యాచ్‌పై దృష్టి పెడుతూనే, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో గిల్ మాట్లాడుతూ.. "ప్రస్తుతానికి మా దృష్టి అంతా గాలే వేదికగా జరిగే ఈ తొలి టెస్టును గెలవ డంపైనే ఉంది. కానీ అంతిమంగా మా 'గోల్' మాత్రం లండన్‌లోని ద ఓవల్ మైదానంలో జరగబోయే డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడటమే. ప్రతి టెస్టు సిరీస్, ప్రతి పాయింట్ మాకు ఎంతో కీలకం. ఆరంభం నుంచే స్థిరమైన ప్రదర్శన చేస్తూ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవాలని భావిస్తున్నాం" అని అన్నారు.

శ్రీలంకలో స్పిన్ అనుకూల వికెట్లపై ఆడటం ఎప్పుడూ సవాలుతో కూడుకున్నదేనని, అయితే తమ బ్యాటింగ్, బౌలింగ్ విభాగం రెండు పరిస్థితులకు సిద్ధంగా ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత్ ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌ను విజయంతో ప్రారంభించాలని పట్టుదలతో ఉంది.

# భారత మహిళా క్రికెట్ జట్టుకు బిగ్ షాక్

## గాయంతో ఆసియా కప్,ఆసియా గేమ్స్‌కు జెమిమా రోడ్రిగ్స్ దూరం!





త్వరలో జరగనున్న ఏసిసి మహిళల ఆసియా కప్ మరియు ఆసియా గేమ్స్ టోర్నమెంట్లకు ముందు భారత మహిళా క్రికెట్ జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. జట్టులోని స్టార్ మిడిలార్డర్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ తీవ్ర గాయం (హై-గ్రేడ్ హామ్‌స్ట్రింగ్ టియర్) కారణంగా ఈ రెండు ప్రతిష్టాత్మక టోర్నీలకు దూరమైనట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి శుక్రవారం అధికారికంగా ధృవీకరించింది.

ఇంగ్లాండ్‌లో జరిగిన 'ది హండ్రెడ్' టోర్నీలో సదరన్ బ్రేవ్ తరఫున ఆడుతున్న సమయంలో ఆగస్టు 3న జెమిమా కుడి తొడ కండరాలకు గాయమైంది. అనంతరం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించగా గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తేలింది. పూర్తి కోలుకోవడానికి సమయం పట్టనుండటంతో దుబాయ్‌లో జరగబోయే ఆసియా కప్‌తో పాటు జపాన్‌లో జరిగే ఆసియా గేమ్స్ క్రీడలకూ ఆమె దూరకానుంది.

జెమిమా గైర్హాజరీ నేపథ్యంలో ఉమెన్స్ సెలక్షన్ కమిటీ ఆసియా కప్ కోసం ఆమె స్థానంలో ప్రతికా రావల్‌ను రిప్లేస్‌మెంట్‌గా ప్రకటించింది. ఆగస్టు 28 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ ప్రారంభం కానుండగా, కీలకమైన మిడిలార్డర్ బ్యాటర్ అందుబాటులో లేకపోవడం హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టుకు భారీ ప్రతికూలాంశంగా మారింది.

# నేటి నుంచి భారత్-శ్రీలంక తొలి టెస్ట్

## గాలే వేదికగా సమరానికి సిద్ధమైన ఇరు జట్లు




భారత్, శ్రీలంక జట్ల మధ్య ప్రతిష్టాత్మకమైన మొదటి టెస్టు మ్యాచ్ శనివారం నుంచి గాలే అంతర్జాతీయ మైదానంలో ప్రారంభం కానుంది. రెండు మ్యాచ్‌ల ఈ టెస్టు సిరీస్‌లో ఆధిపత్యం చెలాయించాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి.

ఈ మ్యాచ్‌లో భారత తుది జట్టు ఎంపిక యాజమాన్యానికి పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా మిడిలార్డర్‌లో కీలకమైన నంబర్ 6 స్థానం కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. గాయపడిన సాయి సుదర్శన్ స్థానంలో జట్టులోకి వచ్చిన బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్, యువ వికెట్ కీపర్-బ్యాటర్ ధ్రువ్ జురెల్ లలో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. స్పిన్ బౌలింగ్‌ను అద్భుతంగా ఎదుర్కొనే నైపుణ్యం ఉన్న సర్ఫరాజ్ వైపు మొగ్గు చూపుతారా లేదా మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడిన జురెల్‌ను బరిలోకి దింపుతారా అనేది చూడాలి.

మరోవైపు సొంతగడ్డపై శ్రీలంక స్పిన్నర్లు ఎప్పుడూ ప్రమాదకరమే.

గాల్ పిచ్ సాధారణంగా స్పిన్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్‌కే ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో కీలకమైన ఈ సిరీస్‌ను విజయాస్పదంగా ప్రారంభించాలని భారత జట్టు భావిస్తోంది.

శనివారం ఉదయం 10:00 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com